RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 83 పేజీలు: 08 ఆదివారం07 సెప్టెంబర్ 2025

# తెలుగు రాష్ట్రాలలో ఆలయాల మూసివేత

ప్రజా గొంతుక డెస్క్ చంద్రగ్రహణం కారణంగాఆదివారం (సెప్టెంబర్ 7) తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం మూడపడనుంది. ఆ రోజు సాయంత్రం మూడున్నర గంటల నుంచి మరుసటి రోజు అంటే (సెప్టెంబర్ 8) తెల్లవారు జామున 3 గంటల వరకూ దాదాపు 12 గంటల పాటు శ్రీవారి ఆలయాన్ని మూసివేయ నున్నారు.అంతే కాకుండా ఆదివారం (సెప్టెంబర్ 7)న ఆర్జిత సేవలన్నీ రద్దు చేసినట్లు టీడీడీ ప్రకటించింది. అలాగే ఆ రోజు సాయంత్రం 3 గంటల నుంచి మరుసటి రోజు అంటే సోమవారం (సెప్టెంబర్ 8) ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకూ అన్నప్రసాద వితరణ కేంద్రాలను కూడా మూసివేస్తున్నట్లు టీడీడీ ప్రకటించింది. అదే విధంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ గుడిని కూడా చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి సోమవారం తెల్లవారు జాము వరకూ మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.





# నిమజ్జన ఏర్పాట్లపై సీఎం ఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక డెస్క్ ఒకవైపు నగరంలో గణేశ్ నిమజ్జనం కోలాహలంగా సాగుతున్న వేళ.. సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న పళంగా ట్యాంక్ బండ్‌ను సందర్శించారు. ఎలాంటి సమాచారం లేకుండా ఎటువంటి ఆర్భాటం లేకుండా ట్యాంక్‌బండ్‌కువచ్చారు.పూర్తిస్థాయి భద్రత లేకుండా నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ట్యాంక్ బండ్ వద్దకు వచ్చారు సీఎం రేవంత్.అసలు నిమజ్జన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో స్వయంగా వచ్చి పరిశీలించారు. అక్కడకు వచ్చిన భక్తులతో సీఎం రేవంత్ మాట్లాడారు. గణేష్ నిమజ్జనంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులున్నాయో అని అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్.

# అభివృద్ధి..సంక్షేమం

## రెండు జోడెద్దుల్లా పాలన

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ శ్రీరామరక్ష అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని చెప్పారు



# చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

ప్రజా గొంతుక డెస్క్ 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు..



ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు.

# ‘మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం’



ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు చంపేశారంటూ మాజీ మంత్రి విడదల రజినీ మండిపడ్డారు. వైద్యం, టెస్టులు అన్నీ ఫ్రీగా అందించాలన్నదే జగన్ ఆలోచన అని తెలిపారుచంద్రబాబు మెడికల్ కాలేజీలను అమ్మకానికి పెడితే ఇక పేదోడి పరిస్థితి ఏంటి అంటూ? ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల కోసం సేకరించిన భూమిని కూడా ప్రైవేటుపరం చేస్తున్నారని.. దీని వెనుక పెద్ద స్కాం ఉందని ఆరోపించారు.

# వారి విజ్ఞతకే వదిలేస్తున్న

ప్రజా గొంతుక డెస్క్ కొంతకాలంగా మా పార్టీపైన, నాపైన కొన్ని రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న వ్యాఖ్యలనే వారు కూడా చేశారు.. వారు ఏ విధంగా అలా మాట్లాడారో? ఎవరి లబ్ధికోసం ఆ విధంగా వ్యవహరించారో? వారి విజ్ఞతకే వదిలేస్తున్న’ అని మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ కవిత తననుద్దేశించి చేసిన ఆరోపణలపై ఆయన పరోక్షంగా స్పందించారు.



# జీఎస్టీ’ మద్దతుకు ధన్యవాదాలు

ప్రజా గొంతుక డెస్క్ జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. పీటీఐతో మాట్లాడిన ఆమె . జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07 సెప్టెంబర్ 2025

# గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లచే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం జరిగింది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమైన ప్రజా సేవా కార్యక్రమ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం, మర్యాద, సమానత్వం అందించే మంచి సందేశం వెళుంది అని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. తమదైన జీవనశైలిలో ఉండే వీరికి సమాజంలో వివక్షను పోగొట్టడానికి ట్రాఫిక్ వీధుల్లోకి తీసుకోవడం జరిగింది అని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో 11 మంది ట్రాంజెండర్లు ట్రాఫిక్ విదులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.





# ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రశంసించిన మల్కాజ్గిరిఎంపీ ఈటల రాజేందర్.

మేడ్చల్ జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడ, ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ ఈటల రాజేందర్ కీ స్వాగతం పలుకుతూ ఘనంగా దమ్మాయిగూడ, నాగారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకృష్ణ స్వామి వారి బృందం సన్మానించడం జరిగినది. తదుపరి మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ లిబుద్ధి శ్రీనివాస్ ఘనంగా సన్మానించిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు సన్మానించడం జరిగినది. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూసెప్టెంబర్ ????న "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ" జయంతి సందర్భంగా జాతీయ "ఉపాధ్యాయ దినోత్సవ " శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారికి, విజ్ఞానమనే దారిని చూపి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే నిర్వచనీయమైన పాత్రను పోషిస్తు వారి జీవితాల్లో వెలుగులు నింపే వారే ఉపాధ్యాయులు, గురువుల అనుగ్రహం కలిగిన వారు అజ్ఞాని కూడా జ్ఞానవంతులు అవుతారు, ప్రతి ఏటా సెప్టెంబర్ ??వ తేదీన మన జీవితాల్లో వెలుగులు నింపుతున్న టీచర్లను స్మరించుకుంటూ ఈ రోజు టీచర్స్ డే జరుపుకుంటున్నాము,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పరిచయం అక్కర్లేని పేరు. ఆయనో అసాధారణ ప్రజ్ఞాశాలి, రాజ నీతి కోవిదుడు, విద్యావేత్త, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా పదవులకే వన్నెతెచ్చిన 'భారతరత్నం'. ప్రజాస్వామ్య విలువలను నెలకొల్పడంలో.. విద్యకు సమున్నత స్థానాన్ని కల్పించడంలో ఆయన చూపిన ప్రజ్ఞ, చొరవ ఆయన్ను చరిత్రలో నిలిచిపోయేలా చేసింది, 'తత్వవేత్తలు రాజ్యాధిపతులు అయినప్పుడు ఆదర్శ రాజ్యం ఏర్పడి దేశంలో సుఖశాంతులు విలసిల్లుతాయి' అన్న గ్రీక్ తత్వవేత్త ప్లేటో వ్యాఖ్యలకు నిలువెత్తు నిదర్శనం మన రాధాకృష్ణన్. తదానంతరం దమ్మాయిగూడ పరిధిలోని శశాంక్ ఎంక్లేవ్, ఖుషి గార్డెన్ పలు కాలనీలలో గణేష్ మండపాలను సందర్శించిన ఈటల రాజేందర్ ని పలు కాలనీల వాసులు వారిని ఘనంగా స్వాగతం పలికి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ" బుద్ధి శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ" ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, బిజెపి జిల్లా నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, పుణ్యరాజు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణస్వామి వారి కమిటీ సభ్యులు, జవహర్ నగర్ ఈస్ట్ అండ్ వెస్ట్, బిజెపి అధ్యక్షులు జోగారావు మరియు కమల్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, బిలకంటి ధర్మేందర్ , గోవర్ధన్ రెడ్డి , తడక కృష్ణ , మున్సిపల్ కాయదర్శి ముత్తయ్య, అరుల్, నాయక్, సన్నీ, రాయుడు , కృష్ణ కిషోర్ ఉపాధ్యాయులు, కాలనీలవాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.





# ఘనంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి వర్ధంతి

తెలంగాణ ఉద్యమ కారునికి ఘన నివాళులర్పించిన గట్టు సుధాకర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,తెలంగాణకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన సుజలదాత,అభినవ వివేకానంద,యువజన సంఘాల వారధి,భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ శ్రీ జిట్టా బాలక్రిష్టా రెడ్డి మొదటి వర్ధంతి సందర్బంగా శనివారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారులు గట్టు సుధాకర్ జిట్టా బాలకృష్ణా రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు షాదీఖాన మాజీ ఛైర్మన్ ఎండి ఖలీల్ కోయిగూర బాబు,గ్రామీణ వైద్యుల సంఘం చౌటుప్పల్ జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి,వీరమల్ల యాదయ్య,చీమకండ్ల శ్రీనివాస్ జిట్టన్న అభిమానులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మసిస్ట్ కాని వాడు మందులు ఇస్తే!

సీదా జైలుకే!ఫార్మసిస్టు పాపన్నపేట మండల అధ్యక్షుడు ధారాసింగ్ ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్6) ఫార్మసిస్ట్ కాని వాడు మందులు ఇస్తే!సీదా జైలుకే, అనిఫార్మసిస్టు పాపన్నపేట మండల అధ్యక్షుడు ధారాసింగ్అన్నారు.ఫార్మసిస్ట్ వృత్తి ప్రజల ఆరోగ్య రక్షణకు మూల స్తంభం. వైద్యుడు రాసిన మందు సరైన రూపంలో, సరైన విధంగా రోగికి అందించేది ఫార్మసిస్ట్ మాత్రమే. అందువల్ల ఆయన బాధ్యత ఎంత పవిత్రమో, అంతే కఠినమైనది కూడా. కానీ కొందరు రిజిస్టర్డ్ ఫార్మసిస్టు తమ ఫార్మసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను మెడికల్ షాపు యజమానులకు కిరాయికి ఇచ్చి, తాము విధుల్లో లేకుండా మందుల అమ్మకాలకు సహకరించడం ఒక అత్యంత తీవ్రమైన నేరం. ఇది కేవలం నైతిక ఉల్లంఘన మాత్రమే కాదు,చట్టపరంగా కూడా శిక్షార్హమైన చర్య, ఫార్మసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కిరాయికి ఇస్తే ఫార్మసి చట్టం 1948 ప్రకారం. కిరాయికి ఇచ్చినట్లు నిరూపితమైతే, ఆయా ఫార్మసిస్ట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ శాస్వతంగా రద్దు చేయడం లేదా కోంత కాలం పాటు రద్దు చేయడం జరుగుతుంది. దీనితో వారు ఉన్నా ఫార్మాసిస్ట్ ఉద్యోగం కోల్పోవలసి వస్తుంది. మళ్ళీ ఫార్మసిస్ట్ గా పనిచేసే హక్కు కోల్పోతారు. మరియు ఔషధాలు మరియు సౌందర్య సాధన చట్టం 1940 ప్రకారం అర్హత లేని వ్యక్తితో మందులు విక్రయింప జేయడం నేరం. దీనికి రెండేళ్ల వరకు కారాగార శిక్ష.నేరస్థులులైనా ఫార్మసిస్ట్, షాపుఓనర్ లకు కూడా శ్రీకృష్ణ జన్మస్థానమే!మరియు జరిమానా తప్పనిసరిగా విధించబడుతుంది. అలాగే భారతీయ న్యాయ సంహిత ప్రకారం ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా అర్హత లేని వ్యక్తి చేత మందులు అమ్మించే పరిస్థితి కల్పిస్తే, నేరస్తులకు మూడు సంవత్సరాల వరకు కారాగార జరిమానా మరియు విధించబడుతుంది. సహ నేరస్తులుగా ధ్రువపత్రం ఇచ్చిన ఫార్మసిస్ట్ మరియు షాపు యజమాని ఇద్దరూ సహ నేరస్తులుగా పరిగణించబడతారు. అందువల్ల వారి ఇద్దరిపై కూడా కేసులు నమోదు చేసి శిక్షలు అమలు చేయబడతాయి. ఫార్మసిస్ట్ తన ఫార్మసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను అద్దెకు ఇస్తే, అది సమాజ ఆరోగ్యాన్ని నాశనం ?? కుట్రకు సహకరించినట్లే. మందులు సరైన పర్యవేక్షణ లేకుండా విక్రయించబడటంతో రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. ఇలాంటి సందర్భాల్లో చట్టం కఠినంగా అమలయి, నేరస్తులు ఖచ్చితంగా శిక్షా పడాలి. చివరిగా ఫార్మసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కిరాయికి ఇవ్వడం వృత్తి ధర్మానికి విరుద్ధం. ఇది నిరూపితమైతే రిజిస్ట్రేషన్ రద్దు, కారాగార శిక్ష, భారీ జరిమానా తప్పవు. ప్రభుత్వం, ఔషధ నియంత్రణ శాఖలు ఇటువంటి చర్యలను బహిరంగంగా బయటపెట్టి శిక్షలు విధిస్తేనే భవిష్యత్తులో ఫార్మసిస్ట్ వృత్తి పవిత్రత కాపాడబడుతుంది. సమాజ ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి ఫార్మసిస్ట్ ధర్మం.



# మిలాదున్ నబి సందర్భంగా మసీద్ ఏ మునవ్వరా హాలియా లో రక్తదాన కార్యక్రమం విజయవంతం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:06మిలాదున్ నబి సందర్భంగా మసీద్ ఏ మునవ్వరా హాలియా లో 05.09.2025 రోజున రక్తదాన కార్యక్రమంనమాజ్ ఏ జుమ్మా అనంతరము రక్తదాన శిబిరం నిర్వహించబడినది ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేసినా వారికి ఈ శిబిరంలో పాల్గొని సహాయం చేసిన వారందరికీ మస్జిదే మునవ్వరా కమిటీ అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అబ్రార్, ఆసిఫ్. ఆధార్ మెడికల్ అడ్వైసర్ రషీద్,మరియు మిగతా సభ్యులు అన్వరుద్దీన్ ,ఎండి ఇస్మాయిల్, నసీరుద్దీన్, నయీమ్, బహదూర్ షా, అబ్దుల్లా, ఇక్బాల్, హబీబ్,షేక్ అక్తర్ పాషా, ఎన్ ఎఫ్ సి పాషా, మైనొద్దీన్,ముతార్ , డాక్టర్ ఎండి హమీద్, జానీ, రషీద్ ,మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు





# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ మాట్లాడుతూ దేశ ప్రజలకు మోడీ అందిస్తున్న దసరా దీపావళి కానుక ఇది అన్నారు.జీవిత ఆరోగ్య బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దుచేస్తూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకువచ్చారు అని అయన తెలిపారు.నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు నిత్యవసర వస్తువులుపై అదనపు భారం పడకుండా ప్రతి కుటుంబంలో ఆనందం చూడాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ దసరా దీపావళి కానుకగా ప్రతి కుటుంబంలో వెలుగులు నింపారన్నారు.ఆరోగ్య బీమాపై ఎటువంటి అదనపు భారం పడకుండా మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలకు ఇది ఒక శుభవార్త అని తెలియ జేస్తూ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబా ఫహీం. ఉపాధ్యక్షులు గంజి వెంకట్రావు.ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు.కార్యదర్శులు కుప్పా మాధవరావు. ముత్తారపు శ్రీనివాస చారి. ఎంపిటిసి ఇంచార్జి. సరియం ధర్మరాజు. ట్రెజరర్ మడి శంకర్.బంద మధు చుక్కా శివా. చింతూరి విశ్వనాథ్. వెంబడి రమేష్.వి.నాగశ్వర రావు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.జై బీజేపీ. నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.భారత్ మాతాకీ జై





# టిపిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6 ( ప్రజా గొంతుక )తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడి ఒక సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రజాభవన్ లో శనివారం అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...రానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయ దుందుభి మోగించంచబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి కార్యదర్శి విశ్వనాధన్, కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దశ దినకర్మకు హాజరై ఘనంగా

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ దర్శి ఏసోబు దశదినకర్మకు హాజరై ఘన నివాళులు అర్పించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబానికి అన్నివేళలా మా సహకారం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఓబుల లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు,దర్శి సాల్మన్ యేసుపోగు ప్రభాకర్ దర్శి జయరావు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దర్శి ఇశ్రాయేలుకు అంతిమ వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీ కి చెందిన దర్శి ఇశ్రాయేల్ (49) ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అకాల మరణం చెందారు. వారి మరణ వార్త తెలుసుకున్న మధిర డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగ బ్రహ్మయ్య ఇశ్రాయేలు పార్థివ దేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహం పై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి - వీరారెడ్డి గ్రామ మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి గ్రామ పెద్దలు మహేశ్వర్ రెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి బండి వెంకటేశ్వర్లు బొగ్గుల కృష్ణారెడ్డి గుడిద వెంకటేశ్వర్లు( ఆర్ ఎం పి) ఇశ్రాయేలు సహచరులు విక్రమ్ పుల్లారావు బసవయ్య ఉమా.. బాబు సాహెబ్ బంధుమిత్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రారంభమైన సేవలో మహారాజ్ మాలధారణ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 06: మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిఖ్యాతాండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత మాలాధారణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యం చోహన్ ఆధ్వర్యంలో 11 మంది గిరిజన యువకులు మాలాధారణ చేశారు. 21 రోజులపాటు పూజలు చేసిన అనంతరం మహారాష్ట్రలోని పోరాదేవి ఆలయంలో మాల విరమణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దీక్షాపరులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మాలాధారణ స్వీకరించి నియమనిష్ఠలతో సేవాలాల్ మహారాజ్ కి ఉదయం, సాయంకాలం వేళల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.





# పేద జర్నలిస్టుల కు అండగా రిజిస్టర్ ప్రెస్ క్లబ్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఈనాడు రూరల్ విలేఖరి నీరుకొండ మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా విషయం తెలుసుకున్న మధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్షులు పాగి బాలస్వామి కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు లు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మాట్లాడుతూ. పేద విలేకరులకు రిజిస్టర్ ప్రెస్ క్లబ్ తరఫున గతంలో ఆర్థిక సహాయం అందించిన ఘనత రిజిస్టర్ ప్రెస్ క్లబ్ దేనని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని విలేకరుల సమస్యలపై ప్రత్యేక నివేదిక రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శిలు వేముల నవీన్ కుమార్, తలారి రమేష్, క్లబ్ సహాయ కార్యదర్శి వేములకొండ రాము దుబాసి రాజేష్ ఈ సీ సభ్యులు వి రామారావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15.న కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ సభ.టీ.పీసీసీ

ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ప్రకటించినవేదిక పైనే, అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని అమలు చేసుకునీ సంబరాలు చేసుకుంటూ ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో బహిరంగ సభ ఏర్పాట్లుప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో బహిరంగ సభ సన్నాహక సమావేశం పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క,7-9-25 నాడు కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారుబహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, మరియు జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశంకాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42% రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుంది నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు.వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారు.ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్‌లీడ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అన్నారు



# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

గండీడ్ సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5 తారీకు రోజు మద్రాస్ కు ఈశాన్యంగా 64 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుత్తనిలో వీరస్వామి సీతమ్మ దంపతులకు జన్మించాడు అతని కుటుంబం ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది బాల్య జీవితం తిరుత్తని తిరుపతిలో గడిపారు అతని తండ్రి స్థానిక జమీందారు సేవలో తాసిల్దారుగా పనిచేశారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడు ఇతను విద్యాభ్యాసంలో ఎంచుకునే విషయాల కంటే యాదృచ్ఛికంగా తత్వశాస్త్రాన్ని అభ్యసించాడు మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో ఫిలాస విభాగానికి ప్రొఫెసర్గా నియమితులయ్యారు ఇతని ఉపన్యాసాలు విద్యార్థులు ఎంతో శ్రద్ధగా వినేవారు ఉపాధ్యాయులు తెచ్చిన గుర్తింపు గౌరవానికి గాను ప్రతి సంవత్సరం అతను జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు బ్రిటిష్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మక సర్ అనే బిరుదును కూడా ఇచ్చారు మానవ సమాజానికి అతను చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భారతరత్న బిరుదు ప్రధానం చేశారు. ఇతను ఉపరాష్ట్రపతిగా మరియు రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించాడు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు వచ్చే వేతనంలో కేవలం ఇరవై ఐదు శాతం తీసుకుని మిగిలిన జీతం ప్రధానమంత్రి సహాయ నిధికి తిరిగి ఇచ్చేవాడు అన్నారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 3వ డివిజన్ లో "శిల్పా ప్యారడైజ్ పార్క్" నందు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్య, విజయం, సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి,మేకల మధుసూదన్ సంక్షేమ సంఘం నాయకులు ఏవీ.రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రదీప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, లలితా రెడ్డి, శ్రీకృష్ణ, అంజలి, శివా రెడ్డి, మహేష్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవరసిద్ధి వినాయక అసోసియేషన్

## ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జణం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )బౌరంపేట పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో 91 ,126 బ్లాకులలో శుక్రవారం శ్రీ వరసిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి వేడుకలలో విశేష పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక అసోసియేషన్ లడ్డు వేలం పాటలో (1,35,000) అక్షరాల లక్ష ముప్పై ఐదువేల రూపాయలకు వి దుర్గారావు , ఎన్ తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులు లడ్డును పాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకలలో కాలనీ నివాసులు యువత అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ లో బ్యాండ్ మేళాలతో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని అంగరంగ వైభవంగా నిమర్జనం కార్యక్రమలు నిర్వహించారు.



# నేడు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బహిరంగ సభ పై షబ్బీర్ ఆలీ. నివాసంలో సన్నాహక సమావేశం



ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ రేపు బీసీ డిక్లరేషన్ బహిరంగ సభ.పై షబ్బీర్ ఆలీ నివాసం లో సన్నాహక సమావేశంప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో బహిరంగ సభ సన్నాహక సమావేశం పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క,రేపు అనగా 7-9-25 నాడు కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారుబహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, మరియు జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశంకాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42% రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుంది నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు.వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారు.ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్‌లీడ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
సెప్టెంబర్ 2025

## బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో విరిగిన తెలంగాణ తల్లి విగ్రహం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )జీడిమెట్ల బస్ డిపో ఎదురుగా బస్ డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో తెలంగాణ తల్లి విగ్రహం విరిగి నేలకొరిగిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపో ఎదురుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. నిన్న అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడంతో విగ్రహాన్ని ఢీకొట్టి తెలంగాణ తల్లి విగ్రహం దిమ్మె పూర్తిగా ధ్వంసం అయింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే 130 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు సమాచారం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్ కార్యకర్తలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఎమ్మెల్యే వివేకానంద ,సిఐ గడ్డం మల్లేష్ చొరవతో సంబంధిత యజమాని తక్షణమే విగ్రహాన్ని పునర్‌ప్రతిష్ట చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ , రవికుమార్ , ఇస్మాయిల్ , శేఖర్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పేదింటి మహిళలు పిల్లల్ని కనే యంత్రాలా?

జి.అనసూయ 94901 28259 అద్దెగర్భం లేదా సరొగసి అనేది వైద్యరంగంలో ఒక విప్లవం. అనారోగ్య సమస్యలు, ఇతర కారణాల వల్ల సంతానం కలగని దంపతులకు ఇదొక వరం. కానీ, కొందరి ధనాశ మూలంగా సరొగసి విధానం ఒక వ్యాపారంగా మారిపోవడం బాధాకరం. కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం ఈ పరిస్థితికి అద్దం పడుతున్నది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో పనిచేసే మహిళలు అద్దెగర్భాలతో పిల్లల్ని కనడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. వారి అవసరాన్ని, పిల్లలు లేని దంపతుల నిస్సహాయతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న కొన్ని కమర్షియల్ ఫెర్టిలిటీ సెంటర్లు డబ్బులను ఎరగా చూపి నిరుపేద మహిళలను బిడ్డలను కనే యంత్రాలుగా మారుస్తున్నాయి. మన దేశంలోని మహిళల అమాయకత్వం, పేదరికం, చట్టాల్లోని లొసుగుల మూలంగా దేశ, విదేశీ జంటలు మన దేశాన్ని సరొగసి కోసం ఎంచుకుంటున్నాయి. దీన్ని నియంత్రించడానికి 2015లో సరొగసి రెగ్యులేషన్ బిల్లును తీసుకురాగా, అనేక సవరణలు, మార్పుల తర్వాత 2021లో ఇది ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం వివాహితులైన దంపతులు మాత్రమే సరొగసి ద్వారా సంతానాన్ని పొందడానికి అర్హులు. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ ఆ దంపతులకు బంధువై ఉండాలి. శుక్రకణం, అండం ఎవరిదో వారే చట్టబద్ధమై తల్లిదండ్రులు అవుతారు. వైద్య ఖర్చులు, పోషణ సౌకర్యాలు తప్ప మరే విధమైన ఆర్థిక లావాదేవీలు ఈ ఒప్పందంలో ఉండకూడదు. సరొగసి ద్వారా బిడ్డను కన్న మహిళకు ఆ సంతానం మీద ఎలాంటి హక్కులు ఉండవు. ఒకవేళ సరొగసి తల్లి అండ ప్రదాత అయి ఉంటే, కోర్టు ద్వారా ఆమె విజిటింగ్ హక్కును పొందవచ్చు. జన్మించిన బిడ్డకు అంగవైకల్యం లేక మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్టయితే వారి బాధ్యత తల్లిదండ్రులదే అవుతుంది తప్ప, గర్భాన్ని ఇచ్చిన తల్లిది కాదు. గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహిళ వయసు 23-35 ఏండ్ల మధ్య ఉండాలి. వివాహిత అయి ఉండాలి. అంతకుముందు కనీసం ఒక బిడ్డకు తల్లి అయి ఉండాలి. ఆమె తన జీవిత కాలంలో ఒకసారి మాత్రమే గర్భాన్ని అద్దెకు ఇవ్వాలి. సరొగసి నియంత్రణ చట్టం-2021 ప్రకారం అద్దె గర్భాన్ని ఆశించే దంపతులు పురుషులకు 25-55 ఏండ్లు, స్త్రీలకు 25-50 ఏండ్లలోపు ఉండాలి. అవివాహితులు, ట్రాన్స్‌జెండర్స్ అనర్హులు. 2025 చట్ట సవరణ ద్వారా వితంతువులు అర్హులవుతారు. వారికి అంతకుముందు సహజమైన, దత్తత లేక సరొగసి బిడ్డలు ఉండకూడదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు రూ.10 లక్షల జరిమానా, పదేండ్ల శిక్ష పడుతుంది. భారతదేశంలో అత్యధిక జనాభా ఉండటమే కాదు, నిరక్షరాస్యత, పేదరికం, వెనుకబాటుతనం, మత విశ్వాసాలు, కుల కట్టుబాట్లు కూడా ఇక్కడ ఎక్కువే. పై కారణాల వల్ల చిన్న వయసులోనే మన దేశంలో వివాహాలు జరుగుతాయి. వివాహ వయస్సు స్త్రీలకు 18 ఏండ్లు, పురుషులకు 21 ఏండ్లు అని చట్టం చెప్తున్నప్పటికీ, 40 శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని గణాంకాల ద్వారా తెలుస్తున్నది. అందుకే చిన్న వయసులోనే పిల్లల్ని కనడం సర్వసాధారణం. సంతానోత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నప్పటికీ మన దేశంలో సంతానలేమి సమస్యలతో ఉన్న వారి సంఖ్య 10-15 శాతం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా 15-20 శాతంగా ఉంది. 2.75 కోట్ల మంది సంతానలేమితో బాధపడుతున్నట్టు ఓ అంచనా. తెలంగాణలో ఈ సంఖ్య 25.7 శాతంగా ఉన్నది. మానవ సహజ స్వభావాన్ని, బలహీనతలను, కోరికలను లాభాలుగా మార్చుకునే పెట్టుబడిదారీ సంస్కృతిలో సరొగసి ఒక వ్యాపారంగా మారింది. మన దేశంలో ఢిల్లీ తర్వాత అత్యధిక ఫెర్టిలిటీ కేంద్రాలున్న నగరం హైదరాబాదే. ఐవీఎఫ్, ఐయూఐ తదితర ప్రయత్నాల తర్వాత దంపతులను సరొగసి వైపు మళ్లించి రూ.20-30 లక్షల వరకు వసూళ్లు చేస్తూ ఈ వ్యాపారాన్ని లాభసాటిగా నడిపిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాలెన్నో ఉన్నాయి. అయితే, బాధితుల ఫిర్యాదుల మేరకు విచారణ జరపడం, నిందితులను అరెస్టు చేయడం తప్ప, పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. ఆయా కేంద్రాల చట్టబద్ధత గురించి, ఫెర్టిలిటీ పేరుతో జరుగుతున్న చైల్డ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై నియంత్రణ లేకపోవడంతో ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. ఈ మధ్య వెలుగులోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ వ్యవహారంతో దీనిపై మళ్లీ అందరి దృష్టి మళ్లింది. గతంలో కూడా కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోనూ ఇలాంటి ఉదంతాలు వెలుగు చూశాయి. ఈ అద్దెగర్భాల వ్యాపారాన్ని అరికట్టకపోతే అనేక సామాజిక, నైతిక, కుటుంబ సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటికైనా అప్రమత్తమై ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.





## వలిగొండలో జిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతి కార్యక్రమం

వలిగొండ సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర సాధన కోసం ప్రతి గ్రామం తిరిగి ఉద్యమాన్ని ఉధృతం చేసి గ్రామాలలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందిన స్వర్గీయ మలిదశ ఉద్యమకారుడుజిట్టా బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమాన సంఘాలు ఉద్యమ సంఘాలు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్. పడమటి దామోదర్ రెడ్డి రాపోలు సుదర్శన్. బడుగు సత్యనారాయణ మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్ కంకల కిష్టయ్య. చిలుగురి సత్తిరెడ్డి బత్తిని సత్యనారాయణ పలుసం రాజు పబ్బు స్వామి సమ్మద్. బొల్లు శీను కూర వెంకన్న లగ్గోని వెంకటేశం నానంచర్ల రమేష్. ఐటి పాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ నగర్ లడ్డును దక్కించుకున్న కర్క నాగరాజు

కూకట్ పల్లి సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో శనివారం జరిగిన లడ్డు వేలం పాటలో లడ్డు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్క నాగరాజు పాటలో పాల్గొని వినాయకుడి లడ్డు ను 11,118 రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు కర్క నాగరాజు ను శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్య, కర్క డాకయ్య, కర్క రమేష్, కర్క ప్రవీణ్ కుమార్, కర్క తేజశ్రీ, కర్క మహేష్, రమేష్ పాటిల్, భరత్, శివ, కర్క జితేందర్, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు



## ఎంపీటీసీల ముసాయిదా ఓటర్ లిస్టు జాబితా విడుదల

వలిగొండ సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల ఎంపీటీసీల ముసాయిదా ఓటర్ లిస్టు జాబితాను కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఉంచినట్లు వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు అదేవిధంగా అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వేయడం జరిగిందన్నారు ఈ సమావేశంలో మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన ఎంఈఓ ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గత మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధనతో పాటు జిల్లా రెండవ మూడవ ర్యాంకులు సాధించినందుకు జిల్లా విద్యాశాఖ తరపున టీవీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారి అయిన ప్రభాకర్ కు ఖమ్మం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాశాఖ అధికారి శ్రీజ టీచర్ ఎం ఎల్ సి పి శ్రీపాల్ రెడ్డిల చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. పదవ తరగతిలో మంచి ఫలితాల సాధనతో పాటు గత సంవత్సరం నిర్వహించిన వివిధ రకాల టాలెంట్ టెస్టులలో ప్రథమ స్థానం సాధించడంలో విశేష కృషి చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మధిర పట్టణంలోని తేళ్ళ వసంతయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలను నిలిపినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ను జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డుతోఖమ్మంలోని కలెక్టరేట్ నందు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన వై ప్రభాకర్ మాట్లాడుతూ టీవీఎం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల నిర్విరామ కృషితోనే మంచి ఫలితాలు సాధించగలిగాం అని తెలియజేస్తూ పాఠశాల ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ కు పలువురు మధిర పట్టణ ప్రముఖులు రాజకీయ ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు టీవీఎం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.





## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే

అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ పౌరులను తయారు చేయాలికామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు,ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్శ వెంకటరమణ,ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం,రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్,సంతోష్,ధనుంజయ్, కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.









## తాగునీటి అవసరాలు తీర్చడానికి

### త్వరలో మహానగరానికి గోదావరి జలాలు

7,360 కోట్ల వ్యయంతో మెట్రో వాటర్ వర్క్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌శంకుస్థాపనకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి %-% పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ప్రజా గొంతుక. శంషాబాద్ మహానగర వాసుల తాగునీటి సమస్యలు,పరిష్కారమవుతున్నాయి. గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. సుమారు 7,360 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో గోదావరి తాగునీటి సరఫరా పథకం (ఫేజ్%-1 ‌ఒ% 2), ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్ల నింపడం, అలాగే మూసీ నది పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో రానున్నారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శనివారం రోజు సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇక హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో నియో పోలీస్ లేఅవుట్ వద్ద ఓఆర్ఆర్ ఎగ్జిట్ 1ఏ వద్ద ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టుకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపన సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించి అధికారులు, ఇంజనీర్లతో సమీక్షించారు. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, “మహానగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం, మూసీ పునరుద్ధరణ, ట్రాఫిక్ సమస్యలు తగ్గించడమే ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశ్యం. ఈ పనులు పూర్తయ్యాక హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయి” అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## ఘనంగా ఉపాధ్యాయులదినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో శనివారం రోజున ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగినది. విద్యార్థులను ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు పిల్లలకు మంచి విద్య బోధించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులని ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. ప్రిన్సిపాల్ మంజుల మేడం మాట్లాడుతూ స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వివరించి విద్యాబోధన చేయడము వారికి అనుబవపూర్కంగా తెలుస్తుందని మరియు వారి విజ్ఞానం ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి ఒక ఎకరా స్థలం కేటాయించిన పరిగి ఎమ్మెల్యే



ప్రజా గొంతుక,చౌడాపూర్: పరిగి మండల పరిధిలోని రంగాపూర్ లో నియోజకవర్గ ముదిరాజ్ భవన నిర్మాణానికి ఒక ఎకరా స్థలం కేటాయించిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి,శాలువాతో సన్మానించిన చౌడాపూర్ మండల ముదిరాజు సంఘం నాయకులుసిర్ప బాను ప్రకాష్ ముదిరాజ్,పిట్ల నరసింహులు ముదిరాజ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ముదిరాజ్ సోదరులకు ఇచ్చిన హామీ ని నిలబెట్టుకున్నారు.ఎమ్మెల్యే చొరవ తో ప్రోసిడింగ్ మంజూరు చేసిన కలెక్టర్.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి కి చౌడపూర్ మండల ముదిరాజ్ సోదరుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంఆర్కే యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా



నిర్వహించడం జరిగింది ఈ యొక్క నిమజ్జన కార్యక్రమంలో భక్తులు ఎం ఆర్ కే యూత్



## శంషాబాద్ వెంకటేశ్వరా కాలనీలో వినాయక లడ్డూ వేలంపాట సందడి

31 వేల రూపాయలకు లడ్డూ దక్కించుకున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రజా గొంతుక. శంషాబాద్ శంషాబాద్ వెంకటేశ్వరా కాలనీ బంగారు మైసమ్మ దేవాలయంలో మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక లడ్డు వేలంపాట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ 31,000 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, మండల కార్యదర్శి నర్రా గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్, శ్రీనివాస్ చారీ, శంకర్ రెడ్డి, నరసింహా చారీ, శేఖర్ యాదవ్, రవీందర్, కుర్మయ్య, నవీన్ చారీ, ప్రవీణ్ చారీ, అరవింద్ చారీ, జగదీశ్ చారీ, నరేందర్ చారీ, జై ప్రకాష్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో యాకన్నగూడెం నుండి వెంకటాపురం వరకు పాదయాత్ర




వెంకటాపురం సెప్టెంబర్(6)ప్రజా గొంతిక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సి పి ఐ (ఎం) ఆధ్వర్యంలో యాకన్నగూడెం నుండి వెంకటాపురం వరకు పాదయాత్ర చేసిన ములుగు జిల్లా వెంకటాపురం సిపిఐ (ఎం) పార్టీ నాయకులు గత కొన్ని రోజులగా వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్ళు ప్రధాన రహదారి గుంతలు పడి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా తయారయింది. కానీ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా రహదారిని నిర్మిస్తామని చెప్పిన మాటలు మాటలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా మేల్కొని రహదారి నిర్మాణానికి 100 కోట్లు ఖర్చు అవుతుంది. ప్రభుత్వం వాజేడు పేరూరు వెంకటాపురం చెర్ల ఈ మండలాలలో ఇసుక ర్యాంపులు విచ్చలవిడిగా, ఇచ్చి ఒక్కొక్క ఇసుక లారీ నుండి ప్రభుత్వం డిడి రూపంలో 13,500 వసూలు చేస్తుంది. కానీ రహదారి పన్ను వసూలు చేసినా రోడ్లకి మాత్రం మోక్షం లేదు. ఎమ్మెల్యే గాని ఎంపీ కానీ రావాలన్నా పోవాలన్న భద్రాచలం నుండి మణుగూరు బయ్యారం ఎటునాగారం మీదుగా వస్తున్నారు. కానీ నిన్ను ఓట్లేసి గెలిపించుకున్న ప్రజలు చర్ల వెంకటాపురం ఏకన్నగూడెం ఆలుబాక రామచంద్రపురం వెంకటాపురం గ్రామాల మీదుగా ఈ గెలిచిన రెండు సంవత్సరాలలో ఒక్కసారైనా వచ్చి ఈ సమస్యలను చూశారా. అని సిపిఐ(ఎం) పార్టీ నాయకులు ప్రశ్నించారు. ఓట్లకి అడగటానికి ఊరు ఊరు పల్లె పల్లె వచ్చి మీకు సమస్యలు ఉంటే తీరుస్తాము. అని చెప్పి ఈ రోడ్లు బాగు చేస్తాము అని చెప్పి ఓట్లు ఓట్లు వేశాక ఈ గ్రామాలను ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం మరిచారు. వెంకటాపురం నుండి భద్రాచలానికి వెళ్లాలంటే వాహనాలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అడుగడుగునా గుంతలు గుంతలలో లారీలు ఎప్పుడు ఇరుక్కుంటాయో తెలవదు. ఏదైనా ప్రాణాపాయం జరిగిన ఆరోగ్య పరిస్థితులు బాగా లేకపోయినా గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కి వెళ్లాలన్న ప్రభుత్వ 108 వాహనం రాకపోకలకు అంతరాయంగా తయారయింది. ప్రయాణికులు ఎక్కడ ఆగిపోతారో కూడా తెలియదు. వర్షం పడిన రోజు రోడ్లు చెరువులను తలపిస్తుంటాయి రోడ్లు ఎక్కడున్నాయి, గుంతలు ఎక్కడున్నాయో, తెలియక వాహనదారులు రోడ్ యాక్సిడెంట్లో పాలయ్యారు. ఇకనైనా మీరు చెప్పిన హామీలను నెరవేర్చాలని సిపిఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర సభ్యుడు సుడి కృష్ణారెడ్డి గారు,జిల్లా కార్యదర్శి గ్యానం వాసు,మండల అధ్యక్షుడు కుమ్మరి శ్రీను,మరియు కట్ల చారి, శ్రీను, డిమాండ్ చేస్తుంది.

## వెళ్లిరా మా తండ్రి మళ్లీరా గణేశ




గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి వేడుకలలో విశేష పూజలు అందుకున్న శ్రీసిద్ధి వినాయకుడు గణేష్ నిమజ్జన శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జన వేడుకలలో కాలనీ నివాసులు యువత అధిక సంఖ్యలో మహిళ మణులు పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల న ృత్యాలతో బ్యాండ్ మేళాలతో ఊరేగింపు కొనసాగించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని అంగరంగ వైభవంగా నిమర్జనం కార్యక్రమలు నిర్వహించారు.

## ఆటల పోటీల్లో గురుకుల విద్యార్థుల ఎంపిక..



ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్06// హత్నూర మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,కళాశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ పెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీల ఎంపికలో హత్నూర గురుకుల పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు.కళా శాలనుండి అండర్ 17కబడ్డీలో, అందేవిధంగా అండర్ 14 కబడ్డీలో ప్రథమ స్థానం సాధించారు.అలాగే అండర్17 అండర్ 14కోకోలో కూడా ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు స్థానిక పాఠశాల పిఈటి ప్రశాంత్ గౌడ్,పిడి సుభాష్,ప్రధానాచార్యులు డి.శంకర్ తెలిపారు.ఈ సందరరేగా ఉపాద్యాయులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్తాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి సహకారంతో 50 లక్షలతో గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 50 లక్షల రూపాయలతో హెచ్ఎండిఏ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్,శ్రీ సీతా



రామచంద్ర స్వామీ దేవాలయ కమిటీ చైర్మన్ పన్నాల రాజురెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాసాల జంగయ్య,కోయిగురా వెంకటేశం బుషిరెడ్డి నరేందర్ రెడ్డి,కోయిగూర శ్రీనివాస్, సుర్కంటి అనూప్ రెడ్డి,వరకాల కిరణ్ గౌడ్, నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## చందాయిపేటలో ఘనంగా గురుపూజోత్సవం.

ముఖ్య అతిథిగా తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర?లతభాగ్యరాజ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 06: మెదక్ జిల్లా.చేగుంట మండలం,చందాయిపేట లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి సన్మానం ఈరోజు చందాయపేట లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర?లతభాగ్యరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినశ్రీ బుడ్డ స్వర?లత భాగ్యరాజ్ , తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ,మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు క ృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాక ృష?న్ పుట్టినరోజు సందరరేగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము.ఈరోజు చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, శనివారం సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శంకర్ మరియుఈ గురుపూజోత్సవ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీ కిషన్,విట్టల్ రెడ్డి, నర్సింలు, అజిత,సిద్ధరాములు,శంకర్,వీణ,సలీం, రాములు,గిరిధర్, దామోదర్, సౌజన్య,యాదగిరి, శ్రీనివాస్,బంగారయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గించిన ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం రామక ృషా?పూర్ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చేశారు అనంతరం మాట్లాడుతూ భారతదేశ ప్రజలు సుంక రూపం లో పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన ప్రధాని దేశవ్యాప్తంగా జీఎస్టీ శాతాన్ని తగ్గిస్తూ చరిత్రత్మక నిర?యం తీసుకోవడం హర్షనీయమని పేర్కొన్నారు దేశ ప్రజలపై ఉన్న ప్రేమను పన్ను విషయంలో నిరూపించుకున్నారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధిక పన్నులతో ప్రజలు కష్టాలు పడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్ర సుంకాన్ని తగ్గించి రాష్ట్ర ప్రజల కష్టాలను చాటుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కపట ప్రేమ ఉందని ఎద్దేవ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరుముళ్లపోశం, బంగారి వేణుగోపాల్ వేముల అశోక్ ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి,టౌన్ వైస్ ప్రెసిడెంట్ కూన్నత్ సంతోష్ రామ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్, పాకాల ప్రభాకర్, దేవేందర్, సాయి, పాకాల శ్రీలత, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
సెప్టెంబర్ 2025







# క్షేత్రస్థాయిలో పర్శిలించి వరద నష్టాన్ని అంచనా వేయాలి

## జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్



ప్రజాగొంతుక న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, హౌసింగ్, పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవిస్తే నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈమధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీలో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయవలసిన పనులకు మరియు శాశ్వత పనులకు మరొకసారి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. డివిజన్ స్థాయిలలో సబ్ కలెక్టర్/ ఆర్డిఓ ల నేతృత్వంలో కమిటీని పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిటీ వేస్తున్నామని ఆ కమిటీ అయా డివిజన్లలో పర్యటించి అధిక వర్షాల వలన దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రహదారులు, పంట చేలు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ముంపుకు గురవ్వడానికి మరియు ఆయా వనరులు దెబ్బతినడానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో అధిక వర్షాలు వచ్చిన తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అదనంగా కల్వర్టులు, చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కామారెడ్డి పట్టణం మరియు రాజంపేట మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువ ఉందని అదేవిధంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా స్టడీ చేయాలని అన్నారు. ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయి ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి , ఏసీ ఎల్బి, సీఈ ఇరిగేషన్ మరియు డివిజన్ స్థాయిలో లాగానే జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు కమిటీలు ఉంటారని ఏసి రెవెన్యూ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. బాధితులకు వివిధ ఎన్జీవోలు అందించే రిలీఫ్ మెటీరియల్ ఎక్కువ నష్టం వాటిని ప్రాంతాల్లో సరిగా అందేలా చూడాలని అన్నారు. ఇసుక మేటల వలన దెబ్బతిన్న పంటల వివరాలను డిఆర్డిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు సేకరించి గ్రామ సభలో చర్చించి అందించాలని, జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇండ్లను పరిశీలించి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కనారేన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే

## ఉంది మండల విద్యాధికారి ఎల్లయ్య

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. కరుణాకర్ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు, ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి సబ్బని కృష? హరి, కోశాధికారి పర్ష వెంకటరమణ, ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం, రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్, సంతోష్, ధనుంజయ్, కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగుల ఆరోగ్యం కోసం

# యోగ శిక్షణ కార్యక్రమం




, ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 6/ రుద్రంపూర్: సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8, సోమవారం నుండి రుద్రంపూర్‌లోని ప్రగతి వనంలో ఏర్పాటు చేసిన యోగా లాన్ వద్ద ప్రతి రోజు ఉదయం 6:30 గంటలకు జరుగనుంది. అనుభవజ్ఞులైన యోగ శిక్షకురాలు ఈ శిక్షణను అందిస్తారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, యోగ శిక్షణ ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సును, శారీరక-మానసిక ప్రశాంతతను, ధృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. “యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, ఇది మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది,” అని ఆయన అన్నారు. సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందించి, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు యోగా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, రోజువారీ కార్యక్రమాలలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. “ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమైనది. ఈ యోగ శిక్షణ కార్యక్రమం ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం రూపొందించబడింది,” అని జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆయన కోరారు.



# ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ అవార్డు అందుకున్న సిఆర్పి శివరాజ్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల సిఆర్పి శివరాజ్ కుమార్ కు ఉత్తమ అవార్డు మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా.. అలాగే జిహెచ్ఎంసి విజయ భాస్కర్, జిహెచ్ఎంసి రాఘవేంద్ర, జిహెచ్ఎంసి భాస్కర్, ఉపాధ్యాయు ల బృందం సన్మానించడం జరిగింది.

## యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో

## జామ మొక్కలు పంపిణీ





గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన క్రమంలో తైవాన్ జమ మొక్కలను యూత్ సభ్యులు పంపిణీ చేశారు. ఎంపిడివో, ఎమ్మార్వో .పోలీస్ స్టేషన్. సహా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు సహా పలువురు గ్రామ పెద్దలకు జమ మొక్కలతో పాటుగా వినాయకుడి ప్రసాదం (లడ్డు) అందించారు. గొల్లపల్లి లో మొత్తం 500 తైవాన్ జమ మొక్కలను పంపిణీ చేసినట్లు యూత్ సభ్యులు తెలియజేశారు. యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ గ్రామాభివృద్ధి లో పాలుపంచుకోవాలని ఎంపిడివో అన్నారు. మొక్కలు పంపిణీ చేయాలన్న ఆలోచన చేసిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక

## నిమజ్జన శోభాయాత్ర







గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లలు పెద్దలు అందరూ మహిళా మణులు ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆనందంగా సంతోషంగా కన్నుల పండగతో నిర్వహించడం జరిగింది . అదేవిధంగా ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూ స్వరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఒకటి నుండి 11 బహుమతులతో లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. తదానంతరం గణేశుని శోభయాత్ర చేయడం జరిగింది. ఈ శోభాయాత్రలో భాగంగా పిల్లలు పెద్దలు మహిళా మణులు డీజే చెప్పుల మధ్య బ్యాండ్ మేళాలలో బ్యాండ్ మేళాల మధ్య పిల్లల నృత్యాలు మహిళా మణులు మరియు యూత్ సభ్యులు ప్రజలు నాయకులు అందరూ పాల్గొని అంగరంగ వైభవంగా ఈ శోభయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ స్వరాజ్ యూత్ సభ్యులు బత్తిని రమేష్ ఆవుల చందు వేల్పుల మహిపాల్ కాల్వ మధు కాల్వ శ్రీకాంత్ మండే మధు రాకేష్ అమరగుండ బీరయ్య స్వామి శివరాత్రి కుమార్ శివరాత్రి అనిల్ ఎనగందుల గణేష్ రాకేష్ జగన్ గోపి విజయ్ శ్రావణ్ రాజు మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## కేంద్ర మంత్రి పెమ్మసాని

## చంద్రశేఖర్‌ను కలిసినమంత్రితుమ్మల



రఘునాథపాలెం తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం ?110 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక): ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలంలోని తండాలలో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రైనేజ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తండాలకు శాశ్వత పరిష్కారం కోసం 110 కోట్ల రూపాయల నిధులు అవసరమని మంత్రి తుమ్మల వివరించారు. ఈ నిధుల మంజూరులో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.

## మానవతా మూర్తి పీట్ల కథాల్

## 20 వేల ఆర్థిక సహాయం



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6 ( ప్రజా గొంతుక ) సమాజంలో కొందరి జీవన విధానం, సహాయస్ఫూర్తి, అనేక మందికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇలాంటి మానవతా గుణాలను ప్రదర్శిస్తూ, మెడికల్ ఖర్చుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్న ప్రగతి నగర్ కు చెందిన బోదాస్ నర్సింహులుకు ఆర్థిక సహాయం అందించారు దాత, చిరు వ్యాపార వేత్త పీట్ల కథాల్. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న నర్సింహులు కుటుంబానికి పీట్ల కథాల్ రూ.20,000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కథాల్ ఈ ఉదారతపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. “పార్టీ, కులం, మతం అనే తేడా లేకుండా సహాయం చేయడం నిజమైన మానవత్వం. కథాల్ చూపిన దాతృత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శం” స్థానిక ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. వైద్య సేవలు ఎంత ఖరీదైనవో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న పేద కుటుంబాలకు భరోసానిచ్చే చేయూత చాలా గొప్పదని ప్రజలు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో పీట్ల కథాల్ అందించిన రూ.20 వేల సహాయం నర్సింహుల కుటుంబానికి ఆశాజ్యోతి లాంటిదిగా నిలిచింది. “ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడం మన మానవ ధర్మం” అని పీట్ల కథాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, “ఇలాంటి పరిస్థితుల్లో మాకు అండగా నిలిచి ఆపద్బాంధవుడిలా ఆదుకున్నందుకు పీట్ల కథాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు, యువత, సంఘ ప్రతినిధులు పీట్ల కథాల్ ని అభినందిస్తూ, “సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు ఉండాలని కోరుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శ్రీ వేద పాఠశాలలో గురుపూజోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 6 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్ద కొడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో శనివారం గురుపూజోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో సర్వేపల్లి రాధాకృష? చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులకు దుస్తులు బహుకరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బ్యాడ్జీలు అలంకరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి, వేద, సౌందర్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేధా కాన్సెప్ట్ స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ.

ప్రజా గొంతుక ప్రతినిధి /కాజీపేట /శాయంపేట సెప్టెంబర్ 6
కాజిపేట్ రహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్స్ వి.మధుకర్ రెడ్డి,దివ్య శృతి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం అనగా అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగును నింపే ఉపాధ్యాయుడ్ని భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష?న్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.ఈ రోజు సెలవుదినం కాదు.ఉత్సవం జరుపుకొనవలసిన దినం.పాఠశాలలు యధావిధిగా జరిగి,ఉత్సవాలు ఈ రోజున ఉపాధ్యాయులకు జాతీయ,రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు,గౌరవసత్కారాలు జరుగుతాయి.మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది.అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష?న్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాముఈరోజున,విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం,కృతజ్ఞతను,ప్రదర్శించారు.పాఠశాలలు సమావేశాలు,నృత్యాలు,ప్రసంగాలు, ఉపాధ్యాయుల కోసం బహుమతులు నిర్వహించారు.ఉపాధ్యాయులు చదువుల జీవితంలో మనల్ని నడిపిస్తారు.అని ప్రేరేపించారు. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్డులు,పువ్వులు,పాటలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు







# జిల్లాలో సమృద్ధిగా ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలి.

ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉంది. రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి షేక్ యాస్మిన్ భాషా. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 06: మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టుముక్కల గ్రామంలో . నరసింహారావు రైతు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సమృద్ధిగా చేపట్టాలని, ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం లభిస్తుందని రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు శ్రీమతి షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.శనివారం శివంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామంలో నరసింహారావు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ , జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , రెవెన్యూ డివిజన్ అధికారి, శివంపేట్ వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు రాష్ట్ర ఉద్యానవన సంచాలకులు యాస్మిన్ భాషా పాల్గొని మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి రాష్ట్ర ఉద్యాన సంచాలకులు మాట్లాడుతూ, రైతులందరూ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని, అందులో ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేనివిధంగా చట్టం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉందని. ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూలంగా వుందని ఐఓపె (ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందన్నారు.ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును అని తెలిపారు.రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు.ఆయిల్ ఫామ్ తోటల సాగు పై సందేహాలను నివృత్తి పరిచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుతో రాణిస్తున్న రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడును .ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చును అని అన్నారు.ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 19,108 ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 1,50,000 ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,20,000 పొందవచ్చు. అని తెలిపారు.రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 %ఎఎ% లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబందనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుంది అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, వరికిప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని దొంగల, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని . మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది.ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 2008 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, అందులోనుండి 388 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు. అని వివరించారు.





# గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత మ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...

సద్దలోని పల్లి గ్రామానికి చెందిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యు.గోపాల్,సద్దలోనిపల్లి గ్రామానికి చెందిన యూత్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దాలోనిపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యు.గోపాల్, సద్దాలోని పల్లె గ్రామ యూత్ ఆధ్వర్యంలో పూల మొక్క మరియు పెన్నులు, అందజేశారు.అనంతరం ఆమె ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండా లని ఇటువంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మనసారా ఆ భగవంతుని కోరుతూ.. జన్మదిన శు భాకాంక్షలు ఘనంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పోతుల మురళి కృష్ణ,యు.హరికృష్ణ, ఎలుక హరికృష్ణ, రామిరెడ్డి హరికృష్ణ, పేగుల రాజు, ప్రకాష్ లు ఉన్నారు.



# వైకుంఠపురం కాలనీలో గణనాథుని 9 రోజుల ఉత్సవాలు

పెద్ద లడ్డు ఆమడాపురం కృష్ణగౌడ్ రూ.2,21,000కు %-% చిన్న లడ్డు తేనేటి రామకృష్ణరెడ్డి రూ.1,10,000కు కైవసంబడంగ్‌పేట్, సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక):నాదర్‌గుల్ 9వ వార్డు శ్రీ వైకుంఠపురం కాలనీలో గణనాథుని తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు కోటగిరి కృష్ణరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉత్సవాల భాగంగా శుక్రవారం లడ్డు వేలం జరిగింది. ఇందులో పెద్ద లడ్డును అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఆమడాపురం కృష్ణగౌడ్ రూ.2,21,000లకు కైవసం చేసుకోగా, చిన్న లడ్డును తేనేటి రామకృష్ణరెడ్డి రూ.1,10,000లకు దక్కించుకున్నారు.లడ్డులు కైవసం చేసుకున్న వారిని అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి కృష్ణరావు, ప్రధాన కార్యదర్శి జి. సురేందర్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎం.డి. షఫీయుద్దీన్, కె. వెంకటేష్ చారి, కోశాధికారి టీ. ప్రదీప్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

# విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విజయాలు సిద్ధించాలి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

షాద్‌నగర్, సెప్టెంబర్ 6(ప్రజా గొంతుక)ప్రజలు అనుకున్న లక్ష్యాలు నెరవేరి విజయాలు సాధించేలా విఘ్నేశ్వరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.శనివారం షాద్‌నగర్ పట్టణంలోని పలు కాలనీలతో పాటు పరిసర గ్రామాలైన మొదల్లగూడ, అంతిరెడ్డి గూడ, మధురాపూర్, సిద్దాపూర్, మొగిలిగిద్దలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద, నిమజ్జన మహోత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ %-% “ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి” అన్నారు.కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు నందకిశోర్, నందీశ్వర్, చెట్ల పావని నర్సింలు, యుగేందర్, బీఎస్ సుధీర్, జూపల్లి కౌసల్య శంకర్, పట్టణ యువత అధ్యక్షుడు లంకల రాఘవేందర్, మాజీ సర్పంచ్లు భూపాల్ రెడ్డి, రంగయ్య గౌడ్, శివా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కట్న మాదవి రవీందర్, కట్న శ్రీశైలం, బాలయ్య, భార్గవ్, ఆర్.ఐ. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు అమర్నాథ్ రెడ్డి, పుల్లా రెడ్డి, నరసింహ గౌడ్, చెట్ల వెంకటేష్, రాజా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆల్వాల్ రెడ్డి, రాజు, ఫాషా, కడాల శ్రీశైలం, హన్మంత్ రెడ్డి, దినేష్ సాగర్, పాండు, బబ్లు, గుట్ట రాజు, అన్వారీ రాజు, బాల్ రాజు మరియు స్థానిక పాత్రికేయులు కూడా పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07 సెప్టెంబర్ 2025

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కటకం నరేంద్రాచారి



వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) సెప్టెంబర్ 6 వనపర్తి జిల్లా కేంద్రంలోనిమండలంలోని ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్న కటకం నరేంద్రా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు అందుకున్నారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణాచారి, సహ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులు,తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది...





వడ్డేపల్లి ఎంఈఓ నరసింహులు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ వడ్డేపల్లి మండల కేంద్రం యందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయదినోత్సవాన్ని మండల విద్యాధికారి శ్రీ బి నరసింహులు అధ్యక్షతన శ్రీ బి. రామక్రిష్ణ ఎంపీడీవో ముఖ్యఅతిథిగాహాజరై,ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైన దని, సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అని,విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని తెలిపారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో మొబైల్ టీవీ సోషల్ మీడియా ద్వారా విద్యార్థులలో విపరీతమైన మార్పులు వస్తున్నాయి. వాటిని ఉపాధ్యాయులు కంటికి రెప్పల కాపాడుతూ, యువత పెడదోవ పట్టకుండా,వారిని సన్మార్గంలో నడిపించే గురుతర బాధ్యత గురువులుగా మనందరిపైన ఉందని తెలియజేశారు. మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు అయినటువంటి రాజశేఖర్ ఆచారి స్కూల్ అసిస్టెంట్ గణితము, ఎల్. శేషమ్మ స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లము,ఎంపీ. అబ్దుల్ జావిద్ స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రము,ఎం.నరేష్ కుమార్ ఎస్జిటి యుపిఎస్ కోయిల్దిన్నె, కే.జయరాములు ఎస్జిటి పిఎస్ రామచంద్ర నగర్,ఎం.దేవేంద్రుడు ఎంపీపీ ఎస్ కొంకల జే.నవనీత ఎస్జిటి ఎంపీపీ ఎస్ రామాపురం వన్, వై పద్మ ఎస్ ఓ కేజీబీవీ వడ్డేపల్లి,సృజన ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ గార్లను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఇటి సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తిశంషాబాద్(ప్రజా గొంతుక)



రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గండిపేట్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గండిపేట్‌లో సభ జరగనుందని తెలిపారు.పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, ఫాక్స్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మీడియా మిత్రులు, పత్రికా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అందరూ భోజన కార్యక్రమాలు ముగించుకొని మధ్యాహ్నం 2 గంటలకు శంషాబాద్ పార్టీ కార్యాలయం వద్దకు సమయపాలనతో హాజరుకావాలని కోరారు.ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకుడు కె. చంద్రారెడ్డి, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, పార్టీ నాయకుడు నీళ్ల శ్రీధర్ గౌడ్ అందరినీ పిలుపునిచ్చారు.

## పట్టణాలలో పాలన సమర్ధవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం మంథని , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ల పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రోడ్లపై పశువులు ఉండకుండా గోశాలలకు తరలించాలని, కోతుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో నివసించే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నీటి సరఫరా చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా చూడాలని, వీధి కుక్కలు పందులను ఊరికి దూరంగా తరలించాలని అన్నారు.పట్టణ ప్రణాళిక విభాగంలో భాగంగా ఎటువంటి ఆక్రమణలు రోడ్లపై లేకుండా చూడాలని, అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటి పన్ను ఆస్తి పన్ను డెడ్లైన్ ప్రకారం 100% వసూలు చేయాలని , పట్టణాల్లోని మురికి కాలువలు, నాళాలలో సిల్టును పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి , అమృత్ 2.0 క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మంథని వెంకన్న, సుల్తానాబాద్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 06: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంబంధిత లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని అధికారులను అడగడం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు గాను సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బృందావన్ టౌన్‌షిప్‌లో గణేశుని నిమజ్జన శోభాయాత్ర

డ్డూలు 42 వేల, 50 వేల రూపాయలకు కైవసం %-% కాలనీలో రికార్డుప్రజా గొంతుక. శంషాబాద్శంషాబాద్ : బృందావన్ టౌన్‌షిప్‌లో గణనాథుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం భారీగా ఊరేగింపుగా గణపతి బాబా విగ్రహాన్ని మంగళహారతులతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటను ఉత్సాహంగా నిర్వహించారు.మొదటి లడ్డును మల్కాజి రవి 42 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. వరుసగా మూడో సంవత్సరంగా పాల్గొన్న వరలక్ష్మి కుటుంబం రెండో లడ్డును అక్షరాల 50 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈసారి 50 వేల రూపాయల మార్క్ దాటడం బ్రిందావన్ కాలనీలోనే తొలిసారి కావడం విశేషం.ఈ సందర్భంగా లడ్డును పొందిన మల్కాజి రవి మాట్లాడుతూ, “గణనాథుని ప్రసాదం దక్కడం మా అదృష్టం. కుటుంబం మొత్తం ఈ పుణ్యకార్యంలో భాగం కావడం సంతోషంగా ఉంది. మా ఇంటికి ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతున్నాను” అన్నారు.అలాగే వరలక్ష్మి మాట్లాడుతూ, “ఇప్పటికే రెండు సంవత్సరాలుగా లడ్డును పొందుతున్నాం. ఈసారి మూడోసారి వరుసగా గణనాథుని ప్రసాదం దక్కడం మా కుటుంబానికి గౌరవంగా భావిస్తున్నాం. భగవంతుని ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాం” అన్నారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ, “లడ్డు 50 వేల రూపాయలు దాటడం మా టౌన్‌షిప్ చరిత్రలో మొదటిసారి. ఇది కాలనీ భక్తుల భక్తి, ఐకమత్యానికి నిదర్శనం. ఈ వేడుకలో ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉంది” అన్నారు.కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. గణనాథుని మంత్రోచ్చారణలతో, భక్తి గీతాలతో, సాంప్రదాయ వాయిద్యాలతో నిమజ్జన శోభాయాత్ర అట్టహాసంగా సాగింది.



## తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత.

ప్రజా గొంతుక న్యూస్ /పెద్దపల్లి రిపోర్టర్/ నూక రాందాసు పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అండగా నిలిచారు కనకయ్య దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబానికి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో 6500 రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కనకయ్య తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కష్టపడ్డారు అని తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి పోరాడారని కొనియాడారు పేద కుటుంబంలో ఉన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలని ఈ ప్రాంతంలో పోరాటం చేశారని గుర్తు చేశారుభవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారులకు తము అండగా ఉంటామని హామీ ఇచ్చారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో మాట్లాడి కనకయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డా. జనగామ రవి , దబ్బెట చంద్రకళ , కందుల అశోక్ పటేల్ , కోడూరి రాజీరు గౌడ్ , సిల్వేరి సుధాకర్ ,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ,బత్తుల శంకర్ , కందుల సదాశివ్ , నల్లకొండిళ్ల రాజేశం , కొమ్మకంటి శ్రీనివాస్ , రామనని కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు..

## గణనాథుని దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో మహంకాళిసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుణ్ణి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీమా సంతోష్ రాజిరెడ్డి రమేష్ రెడ్డి తిరుపతి రెడ్డి నరసింహారెడ్డి బలే తిరుపతి లక్మన్ రఘుపతి గౌడ్ కార్యకర్తలు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శ్రీ భద్రాచల షిరిడి సాయి సేవా సమితి గణేష్ నిమజ్జనం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో వినాయక నవరాత్రుల కార్యక్రమం 9 రోజులపాటు ధూప, దీప, నైవేద్యాలతో పూజలు అందుకొని, ఉండ్రాళ్ళ పూజతో ముగించుకొని ఈరోజు శోభాయాత్రగా తాత గుడి సెంటర్, రామాలయం, సూపర్ బజార్ సెంటర్ మీదుగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు పవిత్ర గోదావరి నది తీరానికి నిమజ్జనానికై అలంకరణ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు,సభ్యుడు చారు గుళ్ల సుబ్రహ్మణ్యం మరియు అర్చకులు శ్రీరామ్ శర్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రంగయ్య: "ప్రాణాలైనా వదులుతాం, కానీ భూములు వదులుకోము"

తొమ్మిదిరేకుల గ్రామ రైతుల ఆవేదన %-% "ఎకరా, రెండు ఎకరాల పొలాలకే గుర్తు వేయండి, మా జీవనాధారం కాపాడండి"షాద్ నగర్, సెప్టెంబర్ 6 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం, కేశంపేట్ మండలంలోని తొమ్మిదిరేకుల గ్రామ రైతులు, రీజనల్ రింగురోడ్డుకు ఇచ్చిన మార్కింగ్ చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు.రైతులు తెలియజేశారు, "మాకు కేవలం ఒక్కటి లేదా రెండు ఎకరాల పొలాలు మాత్రమే ఉన్నాయి. చిన్న సన్నని కార్మిక రైతులం మేము. వ్యవసాయం మా జీవనాధారం. పంట పండించడం, పశువులు పెంచటం ద్వారా కుటుంబాలు జీవిస్తున్నాయి. ప్రభుత్వం కనికరించి మా గోడును విని, తగు న్యాయం చేయాలి" అని విన్నపం చేశారు.గ్రామ మాజీ సర్పంచ్ రంగయ్య మాట్లాడుతూ, "తరతరాలుగా సాగు చేస్తున్న పంట పొలాలను నాశనం చేయకండి. బీడు భూములు, బంజర భూముల నుంచి మాత్రమే మార్కింగ్ చేయాలి. మా ప్రాణాలైనా వదులుతాము, కానీ మా భూములను వదులుకోవడానికి సిద్ధం కాదు. భూమి లేకపోతే మా పిల్లలు వీధిపాలవుతారు, కుటుంబాలు బతకలేవు" అని తెలిపారు.రైతులు గుర్తు చేశారు, "మాకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. కేవలం వ్యవసాయం. మాకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు రాలేదు. వాట్సప్ గ్రూపులలో మాత్రమే సమాచారం చూశాం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మార్చగలరు".స్థానికులు కోరుకున్నారు, ఈ వ్యవహారం ప్రభుత్వ దృష్టికి రావడం, రైతుల భవిష్యత్ భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని.



# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి..



ప్రజా గొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్06//మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి తిరిగి శనివారం ఉదయం హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈకార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,నాయకులు మన్సూర్,కల్లూరి హరి కృష్ణ, గొర్రె వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు



# భువనగిరిలోజిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతి వేడుకలు

భువనగిరి సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలు మండలాలు తిరిగి ప్రజలను తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతంగా నడిపించిన స్వర్గీయ జిట్ట బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలను భువనగిరిలో మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ జిట్ట బాలకృష్ణారెడ్డి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జిట్టా అభిమానులు టిఆర్ఎస్ నాయకులు ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవ సేవతోనే సమాజ వికాసం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు ప్రతి ఒక్కరూ 'మానవ సేవే – మాధవ సేవ' అనే భావనతో ముందుకొచ్చి తోటివారికి సాయం చేస్తేనే సమాజం పురోగమిస్తుందనిలిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం బాచుపల్లిలో 'కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'కాలేజ్ ఫీ రెన్యూవల్స్ ప్రోగ్రామ్ ఫర్ ది అకడమిక్ ఇయర్ 2025-26 %డ% ఇంటరాక్ట్ విత్ స్టూడెంట్స్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'జనాభాకు అనుగుణంగా ప్రజల అవసరాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమే కృషి చేస్తే సరిపోదు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే సామాజిక బాధ్యతతో కూడిన ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. ముఖ్యంగా కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ లాంటి స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం. ఎంతో మందికి స్ఫూర్తిదాయకం' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 'సమాజం మనకేమిచ్చిందన్నది కాదు, మనమేమిచ్చామన్నది ముఖ్యం. అన్నదానంతో పాటు విద్యాదానం చాలా ముఖ్యం. విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కాదు, అది ఒక వ్యక్తి భవిష్యత్తును మార్చే శక్తి. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థుల చదువుకు సాయం చేస్తుండటం నిజంగా ప్రశంసనీయం. అందరికీ ఆదర్శనీయం' అని కొనియాడారు. 'సామాజిక సేవ అంటే కేవలం డబ్బులు ఖర్చు చేయడం మాత్రమే కాదు. ఒక చిరునవ్వు, మంచి మాట, చిన్న సహాయం కూడా సేవే. ఇప్పుడు మనం చేసే మంచి పనులు మనతోనే ఆగిపోవు. అవి మన పిల్లలకు, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి' అని వివరించారు. 'మీకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలుసుకోండి. అందుకు అనుగుణంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి... గొప్ప విజయాలు అంత సులభంగా రావు. ఓపిక, పట్టుదల, నిరంతర కృషి అవసరం. ఎన్ని అడ్డంకులొచ్చినా లక్ష్య సాధనలో ధైర్యంగా ముందుకు సాగండి. తప్పకుండా విజయం సాధిస్తారు' అని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, ప్రణీత్ గ్రూప్ సీఎండీ నరేంద్ర కుమార్ కామరాజు, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్, మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.






# పాడైపోయిన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.కొండాచరణ్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని గుంపెనగూడెం గ్రామాన్ని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండ చరణ్ చర్ల మండలం నాయకత్వం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఆ క్రమంలో ఆ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపెనగూడం గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోవడం జరిగిందని దీనికి ప్రధానకారణం ఇసుక లారీలేనని అన్నారు. ప్రధాన రహదారి కెపాసిటీ 20 టన్నుల నుండి 35 టన్నుల వరకు ఉందని అధికారులు స్పష్టం చేసినప్పటికీ అదేమీ పట్టించుకోకుండా 60 నుండి 70 టన్నుల వరకు ఉన్న బరువు గల లారీలు రేయానకా పగలనుక ఇష్టానుసారంగా తిరగడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారి మొత్తం సర్వనాశనం అయిందని ఇందుకు కారణం కచ్చితంగా ఇసుక ర్యాంపులేనన్నారు. రోడ్లు పూర్తి స్థాయిలో సర్వనాశనం కావడంతో ప్రయాణికులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని, అయన మండి పడ్డారు.వెంకటాపురం వాజేడు చర్ల దుమ్ముగూడెం నుండి భద్రాచలం కు రోగులు మెరుగైన వైద్యంకై అంబులెన్స్ లో వెళ్తున్న క్రమంలో ప్రధాన రహదారి సర్వనాశనం కావడంతో వైద్య%శీ% అందక ఇటీవల కాలంలో మరణించిన పరిస్థితులు లేకపోలేదని ఆయన గుర్తు చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రాంత ఎమ్మెల్యేను గెలిపించుకున్నది ఇందుకోసమేనా అని ప్రశ్నించారు. తక్షణమే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతులు చేపట్టి జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీగా ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భారత రాజ్యాంగానికి లోబడి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలను మొత్తాన్ని పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి భాష, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్, కార్యదర్శి గుర్రాల విజయ్ బాధిత ప్రజానికం పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా తుంగతుర్తి రవి ప్రత్యేక పూజలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి వివిధ కాలనీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు మండపాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు,అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,సుఖ,సంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఆ గణనాధున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు,యూత్ కమిటీలు,డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ మెట్ పల్లి మండలం వెంపేట గ్రామంలో ఆర్టీసీ బస్సు ఢీకొని బైకుపై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుంపల రాజు వయస్సు 28 సంవత్సరాలు సమాచారం. మెట్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07 సెప్టెంబర్ 2025

# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

నందిగామ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్‌పై దాడిని ఖండిస్తున్నాంటీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్, నరేష్ ఆవేదన వ్యక్తంనందిగామ, సెప్టెంబర్ 6(మన సాక్షి గొంతుక) నందిగామ మండలంలో ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సందీప్‌పై జరిగిన దాడిని టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్, నరేష్ తీవ్రంగా ఖండించారు.రాఘవేంద్ర గౌడ్, నరేష్ మాట్లాడుతూ, "జర్నలిస్టులపై దాడులు చేయడం సరైనది కాదు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సందీప్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయడం అసహ్యకరమైనది"వారు అదనంగా పేర్కొన్నారు, "ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా మాట్లాడి పరిష్కరించాలి. ఇలాంటి దాడులు హేయమైనవి. దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి".ఈ సందర్భంలో నందిగామ జిల్లా జర్నలిస్టుల అధ్యక్షులు మాట్లాడుతూ, "మా మీడియా సోదరులు శ్రద్ధతో వారి కర్తవ్యతను నిర్వహిస్తున్నారు. దాదాపు ప్రతి రోజూ ఎదురయ్యే సమస్యలను సాహసంతో తీసుకుంటున్నారు. ఈ దాడి ఒక చిన్న హేతుబద్ధమైన ప్రయత్నం మాత్రమే, కానీ దీనికి అడ్డుకట్ట వేయడం ప్రతి ప్రభుత్వ, సామాజిక బాధ్యత. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అన్నారు.డివిజన్ నాయకులు మీడియా స్వాతంత్ర్యం పరిరక్షణ, జర్నలిస్టుల భద్రతను కాపాడదానికి ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరల జరిగకుండా తక్షణ చర్యలు అవసరమని పునరావృతం చేశారు.









# శివసేన యూత్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

90 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడ్డం అరవింద్కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 18 లో శివసేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శివసేన యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం పాటలో గడ్డం అరవింద్ రూ.90 వేలకు పాటలో కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ....ఈ సంవత్సరం లడ్డును కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గణనాధుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బ్రిజేష్ కుమార్ మిశ్రా, వెంకటేష్, మహి పటేల్, విశ్వ, సాత్విక్, సతీష్ ,శ్రీశాంత్, శశి, తరుణ్, నిర్వాన్, శేషు,వరుణ్,శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.





# తరగతి గదిలోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు..

చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు.పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ సమక్షంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోస్గి సంతోష,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగారు.అలాగే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని కొనియాడారు.అదేవిధంగా సమాజంలోని డాక్టర్లని,లాయర్లని ఆర్మీ ఉద్యోగులు,అధికారులని అందరినీ తయారు చేసేది కేవలం గురువులు మాత్రమేనని అన్నారు.ముఖ్యంగా ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆదేశంలో గురువు పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా చేసిన సేవలను విద్యార్థులకు వివరించడం జరిగింది.అదేవిదంగా రెండవ జత ఏకరూప దుస్తులను కూడా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య,స్కావెంజర్,బాలయ్య, విద్యార్థిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన,

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 06 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలం ఉమ్మడి ఎల్లాయగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూక్య బాలాజీ గారి తండ్రి భూక్య దేవ్లా గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.2) అక్కల్ చెడ కట్టయ్యపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకు కర్ణాకర్ రెడ్డి గారి తల్లి మంకు శశిరేఖ గారు ప్రమాదవశత్తు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.3)చెన్నారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంత కుమార్ గారి తల్లి బొంత కనుకమ్మ గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి.4) నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ గారి భార్య గారికి శస్త్రచికిత్స జరుగగా పరామర్శించిన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.5) చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ తాళ్లపెల్లి రమేష్ గారు అనారోగ్యం బాధపడుతుండగా పరామర్శించిన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.6) నర్సంపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన కొండపర్తి కృష్ణమోహన్ గారు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.7)చెన్నారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడుక నర్సయ్య గారు అనారోగ్యంతో బాధ పడుతుండగా పరామర్శించి శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.8) చెన్నారావుపేట గ్రామానికి చెందిన అంద్రు రాంరెడ్డి గారి తల్లి అంద్రు లక్ష్మి గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నవరాత్రి ఉత్సవాల్లో, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన, సబ్ ఇన్స్పెక్టర్ కవిత: సత్తుపల్లి సెప్టెంబర్ 6, ప్రజా గొంతుకు న్యూస్ :. గణపతి నవరాత్రుల ఉత్సవం లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కవిత : వేంసూరు మండలంలోని చౌడవరం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయం లోని కొలువైయున్న గణపతి దేవుని దర్శించుకున్న అనంతరం నవరాత్రుల ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కవిత. భక్తులందరూ కూడా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని, అన్నదానం స్వీకరించినారు. ఊరేగింపుగా బయలుదేరిన గణనాధుని ముందు కోలాటాలతో నృత్యాలతో భక్తులందరూ ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. నవరాత్రులు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణపతి స్వామివారిని ఈరోజు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమం చేస్తున్నారు. నిమజ్జన సమయంలో భక్తులందరూ కూడా అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమాన్ని జయప్రదంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం కమిటీ మరియు గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలోని భక్తులందరూ పాల్గొన్నారు.

# లంబోదరుడి లడ్డు 2లక్షల ఒక రూపాయి

వేలం పాటలో గెలిచిన లడ్డు తో పర్నే శివారెడ్డి,రజిత దంపతులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజీగూడెం లో హనుమాన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వినాయక లడ్డు వేలం పాటలో చౌటుప్పల్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నే శివారెడ్డి రజిత దంపతులు రెండు లక్షల ఒక రూపాయి లకు గెలుచుకోవడం జరిగింది.పండ్ల గంగాదేవి వెంకటేశ్, అశ్వినీ దంపతులు 41,000 వేల రూపాయలకు గెలుచుకున్నారు.






# జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు ఉపయోగం లేదన్న సిపిఐ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ ( ప్రజా గొంతుక )కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గతవారం జిఎస్టి స్లాబులను తగ్గించడం వెనుకాల బీహార్లో జరిగే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేసిందే తప్ప ప్రజల పైన ప్రేమతో కాదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు షాపూర్ నగర్ కార్యాలయం లో ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఒక దేశం ఒక పన్ను అని ప్రగల్భాలు పలికి మోడీ ప్రభుత్వం జిఎస్టి తీసుకువచ్చి ప్రజల పైన భారం మోపి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరగటానికి కారణమైందని, అప్పటి వరకు లేని వసరువుల పై జిఎస్టి తీసుకువచ్చి నేడు తగ్గించామని జబ్బలు చర్చుకొని ఏదో ప్రజలకి సహాయం చేశామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అదే విధంగా రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కబ్జా చేశారాని ప్రచారం చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గత ప్రభుత్వ హయాంలో కబ్జాలు చేసినవారు నేడు కాంగ్రెస్ నాయకుల తో తిరుగుతున్నారని ఇలాంటి సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైన సిఎం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్, భీమేష్, రమేష్, కనకయ్య, మహేష్, మజ్జి గౌరీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చైర్మన్, విజయ్ బాబు వేడుకలు:

సత్తుపల్లి సెప్టెంబర్ 6, ప్రజా గొంతుక న్యూస్ : కొత్తూరు కోటేశ్వరరావు, ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు చైర్మెన్ మువ్వా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ మువ్వా విజయబాబు పుట్టిన రోజు సందర్భం గా కొత్తూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో,పట్టణం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్స్ కు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మువ్వా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని. మువ్వ అభిమానులు తెలియజేశారు.ఈ, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా,అభిమానులు పాల్గొనడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జర్నలిస్టుల సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి.

ఎన్ యూ జే (ఐ) కార్యవర్గ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు. ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఆంధ్రప్రదేశ్,విజయవాడ:జర్నలిస్ట్ ల సంక్షేమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నేషనల్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ హోటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఎన్ యూజే(ఐ) కార్యవర్గ సమావేశం ఏపీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే







ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ యూజే (ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ,ప్రధాన కార్యదర్శి నారాయణ తివారి,జాతీయ కార్యవర్గ సభ్యులు,టిఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం,రాష్ట్ర కమిటీ సభ్యులు పావుశెట్టి శ్రీనివాస్,తడుక సుధాకర్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో సురేష్ శర్మ, పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం,భద్రత పలు అంశాల పై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు.ఎన్ యూ జే (ఐ) గత 52 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు.పురుషోత్తం మాట్లాడుతూ టి ఎస్ జే యూ తెలంగాణలో జర్నలిస్ట్ ల పక్షాన అండగా నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే తమ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద భీమా కల్పించామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నూతన అక్రిడేషన్లు ఇవ్వడం లేదని తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలన్నారు.అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోట కల్పించాలని,ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇప్పించి,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ని రాష్ట్రాలు 23 రాష్ట్రాలు ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,మారపెల్లి చంద్రమౌళి,పల్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.




# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇనుగాల వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ సెప్టెంబర్ 6 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో తన జన్మదినాన్ని పురస్కరించుకుని కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి శనివారం మండలంలో పలు రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. గుడప్పాడు క్రాస్ వద్ద రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది.యువకులు, కాంగ్రెస్ నేతలు నినాదాలు చేస్తూ జాతీయ రహదారిని మారుమోగించారు. తర్వాత పంచలింగాల శివాలయంలో రుద్రాభిషేకం, వేణుగోపాలస్వామి దేవాలయం, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.తన జన్మదినాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కేక్ కట్ చేసి అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "దైవానుగ్రహమే నా రాజకీయ జీవితం ప్రారంభానికి కారణం. ప్రజల ప్రేమతో సేవ చేస్తున్నాను. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అన్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, గౌడ సంఘం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన అడవి వేంకటాపూర్ మాజీ ఉప సర్పంచ్

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని అడవివేంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ నేనావత్ లీర్య నాయక్,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వదిలి శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి ఆశోక్ కూమర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రములో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు శివరాం నాయక్,పిఎసిఎస్ వైస్ చేర్మెన్ నాగరాజు,మండల ఉప అధ్యక్షులు నరసింహ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,సలీమ్, మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము,మాజీ సర్పంచ్ శేఖర్,రాజేందర్ రెడ్డి,రావినాయక్,అడవి వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, డాక్టర్ ఎమ్మెల్యే,:

సత్తుపల్లి సెప్టెంబర్ 6, ప్రజా గొంతుక న్యూస్ :. సత్తుపల్లి పట్టణం. పోస్ట్ ఆఫీస్ రోడ్. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో,ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ప్రతి పేద కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చగలిగే శక్తి కేవలం ఒక్క చదువుకి మాత్రమే వుంది, చదువుని స్థిరాస్తిగా భావించిన ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత స్థానాలని అధిరోహిస్తారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్, సంవత్సరాలు తలదించుకొని కష్టపడి బతికితే, తరువాత 70 సంవత్సరాలు తలెత్తుకొని బతుకు వచ్చు అది కేవలం చదువుతో మాత్రమే సాధ్యం. నాకు ఒక ఫోబియా ఉంది ఏదైతే రాదని అంటారో అది చేసి చూపిస్తా, అది చేసిందాకా నా కళ్ళ నిండా నిద్రపోను, ఎమ్మెల్యే రాగమయి దయానంద్.చదువుకి ఉండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదు, మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు మాత్రమే,ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా మేము విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం, వాటిని మీరు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థానంలో మీరు ఉండాలి.మీ చదువు మీ ఇంటి తో పాటు గ్రామం రాష్ట్రం దేశాన్ని మంచి పేరు తేవడానికి ఉపయోగపడుతుంది, అది చదువుతో కూడిన క్రమశిక్షణ ఉంటే మాత్రమే సాధ్యం. చదువు అంటే మార్కులు మాత్రమే కాదు, చదివిన ప్రతి పాయింట్లో సబ్జెక్ట్ నేర్చుకొని, నేర్చుకున్న సబ్జెక్ట్ ని అమల్లో ఉంచడమే నిజమైన జ్ఞానం.15 సంవత్సరాల తర్వాత ఇదే ప్లేస్ కి మీరందరూ చీఫ్ గెస్ట్ గా రావాలనేది నా కోరిక, ఎమ్మెల్యే రాగమయి దయానంద్. ఇక్కడ ఉన్న పిల్లలందరూ ఎంతో మంచి మెచ్యూరిటీ గా ఉన్నారు ,మీరు ఉన్నతమైన స్థానాల్లో ఉంటారని నేను బలంగా విశ్వసిస్తున్న. ఇక్కడ కొంతమంది తల్లిదండ్రులేని పిల్లలు మరియు సింగిల్ పేరెంటు ఉన్న పిల్లలు వాళ్ళ ఆవేదన వెళ్లబుచ్చారు, వారికి నేను ఒక మాట మీకు ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక తల్లిలాగా ఎప్పుడూ ఉంటానని మాట ఇస్తున్న, నీకు ఏ కష్టం వచ్చినా ఈ అమ్మను కలవండి మీ కష్టాన్ని తప్పక నేను నెరవేరుస్తా. మీరు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటే భౌతికంగా మీ తల్లిదండ్రు లేకపోయినా వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలి అంటే దానికి మీరు ఒక స్థాయిలో ఉండటమే.మనిషికి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు,చెయ్యాలి అనే సంకల్పం మనకుంటే సృష్టి అంతా మనకు సహకరిస్తుంది.నేను గాని దయానంద్, గాని ఒక పేద కుటుంబంలో పుట్టి ఈనాడు ఈ స్థాయికి ఎదిగాము అని అంటే అది కేవలం నిబద్ధతతో కూడిన క్రమశిక్షణ పట్టుదల మాత్రమే.మహిళలు ఏమీ చేయలేరు అనే పదాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి డిక్షనరీ లోనే ఆ పదం లేకుండా చేశా. ఒక మహిళ తలుచుకుంటే ఏదైనా చేస్తది అనేది ఈ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నేను నిరూపించా.ఒక మహిళవి నువ్వేం చేస్తావని నన్ను అవమానించి బాధపెట్టిన వారు నేడు నా అపాయింట్మెంట్ కోసం రోజులు తర ఎదురుచూస్తున్నారు, ఇలాంటి కసి మీ అందరిలో కూడా రావాలి ఏది రాదు అంటారో అది చేసి చూపెట్టాలి సమాజానికి అప్పుడే మనకు నిజమైన గుర్తింపు ఉంటుంది.నలుగురు ముందు నుంచోని మాట్లాడలేని నేను,పట్టు వదలకుండా నిరంతర కృషితో సాయుధ పోరాటంలో ఈనాడు రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. ఒక మహిళ ఎమ్మెల్యే ఏం చేస్తదని ఎదిరించిన వాళ్ళు ఈరోజు రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో నేను చేసే అభివృద్ధి చూసి ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునే పరిస్థితిలో ఉన్నారు. ఇదే కదా ఎదుగుదల అంటే ఇలా మీరందరూ ఎదగాలి. విద్యార్థి దశలో మన మీద అనుకుంటే అది తప్పకుండా అవుతాం. ఆ దమ్ము విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉంటుంది. నా పదో తరగతి హిందీలో 56 మార్కులు వచ్చాయి, ఎందుకు నాకు హిందీ రాదు అని పట్టుదలతో ఇంటర్మీడియట్లో సాంస్క్రిట్ కాకుండా హిందీ తీసుకొని మంచి మార్కులు సాధించ. అలాగే మీరందరూ కూడా ఎప్పుడూ ఎక్కడా రాదు అనే భావన పెట్టుకోవద్దు.నేను ఈరోజుకి కూడా చదువుకుంటూనే ఉంటాను, డాక్టర్ అంటేనే నిరంతర విద్యార్థి, మా కుటుంబం లో 25 మంది డాక్టర్స్ వున్నారు దానికి కారణం కాని ఆశయం కానీ మా అత్తగారే 24 గంటలు సర్వీస్ చేసే హాస్పటల్ మాది, మీరు కూడా నిరంతర విద్యార్థులు లాగా ఉండే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలి.మీరు మంచి స్థానంలో ఉంటే మీ తల్లిదండ్రులతో సమానంగా సంతోషించే వ్యక్తులకు మీ గురువులు. అలాంటి గురువులు మిమ్మల్ని ఒక దెబ్బ కొట్టిన తిట్టినా అది మీ మంచి భవిష్యత్తు కోసమే తప్ప మీ మీద కోపంతో కాదని మీరు గ్రహించాలి, అలా గ్రహించిన తల్లిదండ్రులు విద్యార్థులు మంచి స్థానంలో ఉంటారు. వారి పిల్లలతో మాట్లాడుకునే టైం కూడా లేకుండా, మీ భవిష్యత్తు కోసం ఆరాటపడే వాళ్లే గురువులు, అలాంటి గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది, ప్రతి తల్లిదండ్రులు కూడా గురువుల కష్టాన్ని గుర్తించాలి. ఈరోజు మేము చదువుకొని డాక్టర్లు అయ్యి ప్రజలకు సేవ చేసాం కాబట్టే, ఆ సేవను గుర్తించిన మీ తల్లిదండ్రులు అందరు మాకు అవకాశాన్ని ఇచ్చారు, మాకు ఈ అవకాశం చదువు ద్వారానే వచ్చిందని ధైర్యంగా చెప్పగలిగే స్థితి ఈనాడు మాకు ఉంది. చెడు వ్యసనాలకి దూరంగా ఉండండి, మనీషి బతికుండగానే చంపేసేది చెడు వ్యసనాలు, చెడుకి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారు. మనకు ఒక స్థాయి వచ్చేవరకు సెల్ ఫోన్ వాడొద్దు, విద్యార్థి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేది సెల్ఫోనే, మంచికి మాత్రమే వాడాలి దేన్నైనా. ఏదైనా మనమే చేయగలము మనమే చేస్తాము, మనమే చేస్తున్నాము అనేది సమాజంలో నిరూపించాలి. ప్రతి ఒక్కరు కూడా వరల్డ్ ఫేమస్ అని భావించి ఆ విధంగానే మన ప్రవర్తన కానీ ప్రణాళిక గాని ఉండాలి. మీరందరూ మంచి స్థానంలో ఉండాలని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి మాకు ఈ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో మీ అందరి సేవలు ఈ ఈ దేశానికే ఉపయోగపడాలని, మీకు ఏ అవసరం వచ్చినా మీ తల్లిదండ్రులు లాగా మేము ఎప్పుడూ వెన్న అంటూ ఉంటామని మీకు మాటిస్తూ మీ అందరికీ ఆల్ ది బెస్ట్ మీ అమ్మ రాగమయి దయానంద్ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ టీం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ రోడ్ల పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి సమీక్ష

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పూడ్చివేయాలని, వర్షాల వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు



జరుగుతున్నాయని, మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో ఉన్నాయని, మరొక 170 కోట్ల వ్యయంతో 4 రోడ్లను ఎచ్ ఏ ఎం రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరొక 262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్డు నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07 సెప్టెంబర్ 2025



## గణనాథులకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 06 (ప్రజాగొంతుక) : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గణనాథులను దర్శించుకున్నారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధిలోని సిబిఆర్ స్టేట్, కెఎస్ఆర్ ఎన్క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ, విద్యా నగర్, భవాని పురం, శంకర్ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ గార్ల తో కలిసి, మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్త సాయి నగర్, ప్రగతి ఎన్క్లేవ్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ స్కేప్ అపార్ట్మెంట్, అపర్ణ జినీత్ అపార్ట్మెంట్, కృష్ణ కాలనీ, కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ %అూ% బ్లాక్, రాజరాజేశ్వరి కాలనీలలో, హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని భాను టౌన్ షిప్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో కలిసి లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .



## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పంతంగి దశరథ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 06)సూర్యాపేట: ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని జై గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరథ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డు మెయిన్ రోడ్ స్నేహ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల 18వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. వేడుకలకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.లడ్డూ వేలం పాటలో బీఆర్ఎస్ పార్టీ 14వ వార్డు అధ్యక్షులు అన్నపూర్ణపు నరేందర్ గౌడ్ రూ.18116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.కమిటీ ఆధ్వర్యంలో 41 కేజీల లడ్డూకు నిర్వహించిన లక్కీ డ్రా లో రాజేష్ లలిత లడ్డూను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మనోజ్, సందీప్, బన్నీ, సంజయ్, చింటూ, నాని, సాయి, గోపి, కౌశిక్,గోపి,నసీర్, నదీమ్, అజయ్, రోహిత్, శ్రీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 06 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలని ఆయన తెలిపారు. యువత గణేశ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు సాధించాలని కోరుకున్నానన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, స్థానిక నేతలు, భక్తులు, మహిళలు, పిల్లలు, కాలనీ వాసులు, కార్యకర్తలు, గణేష్ మండపాల నిర్వహకులు, గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన నేతలు.

ప్రత్యేక జ్ఞాపికను అందించిన రమణ గౌడ్.విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో శివంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం శివంపేట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ప్రత్యేకంగా తయారు చేయించిన మెమోంటోను హరీష్ రావుకు అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ దళమంతగా సైనికుల వలే కలసి కట్టుగా ప్రతినిత్యం పనిచేసి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని హరీష్ రావు సూచించినట్లు తెలిపారు. రాబోయేవన్నీ కూడ బీఆర్ఎస్ రోజులేనని,ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన, అక్రమంగా కేసులు పెట్టిన గాని ఎవరు కూడ అధైర్య పడొద్దని, ప్రతి కార్యకర్తకు కూడ పార్టీ మరింత అండగా ఉంటుందని హరీష్ రావు దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నానాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జాలిమూడి ప్రాజెక్టు కాలువలపై జాలి లేదా...?

భారతీయ జనతా పార్టీ.... ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండల పరిధిలో జాలిముడి వద్ద నిర్మించిన ప్రాజెక్టు మెయింటినెన్స్ లేక నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా ఎడమ కాలవ వైపు పరిస్థితి ఘోరంగా ఉన్నది.. కాలువ గోడలు కూలిపోయి వచ్చిన నీరంతా తిరిగి వైరా నదిలోకి వెళ్తుంది.. కట్టనిండా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.కాలువలు మొత్తం పిచ్చి మొక్కలతో పూడికతో నిండిపోయింది.. కనీసం మెయింటినెన్స్ కూడా లేకపోవడం వల్ల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టు నిర్వీర్యం అవుతున్నది.. కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతున్నది.15 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి పదేళ్ల క్రితం ప్రారంభించిన ఈ ప్రాజెక్టు కాలువలను రిపేర్ చేయించి, పూడిక తొలగించి రైతులకు పూర్తిగా అందుబాటులో తీసుకురావాల్సిన బాధ్యత అధికారులు పై ఉన్నది లేనిచో దీనిపై జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని బిజెపి మధిర మండల శాఖ హెచ్చరించింది.బిజెపి మండల మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు గారు, పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు జడ కృష్ణ బూత్ అధ్యక్షులు ఏలూరి కృష్ణారావు సురోజు కనకాచారి, ములుగు వెంకటాచారి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## మద్దూరులో ఘనంగా గణేషుని నిమర్జనం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:06:: మద్దూరు న్యూస్::మద్దూరు గ్రామంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా గణేషుని నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివసేన యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, గ్రామ అర్చకులు పానుగంటి తిరుపతి 11 వ రోజు శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి, విచ్చేసిన భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ట్రాక్టర్పై వినాయకుడిని ఊరేగిస్తూ బాజా భజంత్రీలతో డప్పు వాయిద్యాలతో, బాణసంచా కాల్చి, ఆటపాటల నడుమ ఊరేగించగ, చిన్నలు, పెద్దలు, మహిళలు శోభాయాత్రలో పాల్గొని నృత్యాలు చేస్తూ, జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ స్వామి వారికి ఘనంగా వీడుకోలు తెలుపుతు నిమర్జనం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో, శివసేన యూత్ కమిటీ సభ్యులు, యూత్ ప్రెసిడెంట్ కోడిపెల్లి సురేష్, చందాల కరుణాకర్, భాస్కర్, సలాది రాజు, రజనీకాంత్, పెంచల రవి, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 06 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ,పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఉమా శంకర్, ప్రీతి ఆనంద రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



## టీపీసీసీ అధ్యక్షుడిగా సంవత్సరకాలం పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు

-గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఈరోజు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషించిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పవచ్చు ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయి నుంచి మండలాలలో డివిజన్లో జిల్లాలలో తీసుకెళ్లడంలో విజయవంతమయ్యారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో జాతీయ నాయకులు కార్గే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో తెలంగాణకు రాబోయే రోజులు ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజల ఆకాంక్ష కాంగ్రెస్ నాయకుల పక్షాన బడుగు బలిగిన వర్గాలకు ఒక అవకాశం బీసీ నినాదం లో బీసీకి ముఖ్యమంత్రి ఇవ్వాలని రాజనాల శ్రీహరి కోరినారు.

## భాగ్యనగర్ వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న రామరాజు

హైదరాబాద్ సెప్టెంబర్ 06 ( ప్రజా గొంతుక )భాగ్యనగరంలోని పలు వినాయక







విగ్రహాలను దర్శించుకొని రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పలు వినాయక విగ్రహాల వద్ద శనివారం నాడు ప్రత్యేక పూజ నిర్వహించిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం భక్తుల కోలాటాల మధ్య అంగరంగ వైభవంగా ట్యాంక్ బ్యాండ్ లో భక్తులు నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనంలో రామకోటి రామరాజు పాల్గొని వినాయకుణ్ణి నిమజ్జనం చేశారు. అనంతరం మాట్లాడుతూ 9రోజుల పాటు భక్తులు భక్తి, శ్రద్దలతో గణపతిని పూజించి అనంతరం గంగమ్మ ఒడిలో వేయడం ఓ అద్భుత ఘట్టం అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఈ నిమజ్జనంలో పాల్గొనడం మధురానుభూతి అన్నారు. దేశ ప్రజలందరు సుఖ సంతోషాలతో చూసుకోవాలని గణపయ్యను వేడుకున్నామని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాటలో పులి సమ్మయ్య దక్కించుకున్నారు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 06 (ప్రజాగొంతుక) : కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ గల్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడు నవరాత్రుల సందర్భంగా శనివారం గణపతి లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో పులి సమ్మయ్య రూ. 201000 లకు పెద్ద లడ్డుని కైవసం చేసుకున్నారు. చిన్న లడ్డు గణేష్ ఫోటో స్టూడియో గణేష్ యాదవ్ రూ. 80,116 రూపాయలకు లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బలరాం మాట్లాడుతూ ముందుగా గణేష్ లడ్డూ వేలం పాటలో గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడు తమ భక్తులను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ ఉంటారని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## నేడు చంద్రగ్రహణం

చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం మూసివేతప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం సాయంత్రం మూసివేయునట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు కార్యనిర్వాహణాధికారి ఏరువ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆదివారం రాత్రి 9-56 నిమిషముల నుండి అర్ధరాత్రి 1- 26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఉన్నందువలన ఆదివారం మధ్యాహ్నం ఆలయం మూసివేసి తిరిగి సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణా కార్యక్రమములు, తిరుమంజన స్నపనములు నిర్వహించి తదనంతరం ఉదయం 9 గంటల తరువాత భక్తులకు దర్శనములు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించే అన్ని ఆర్జిత సేవలు, వాహన పూజలు రద్దు చేసినట్టు వారు తెలిపారు.




శివంపేట మండల ప్రజా గొంతుక విలేకర్ సానే ఆనంద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. అనునిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, నిర్విరామంగా వార్తలు స్వీకరిస్తూ విలేకర్ వృత్తిలో వార్తలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా గొంతుక దినపత్రికను పాఠకులకు అందిస్తున్న కృషివల్లుడు సానే ఆనంద్ గారి జన్మదిన శుభాకాంక్షలు.



## వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా

శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినలి ప్రజా గొంతుక న్యూస్ 06 09 2025మెదక్ జిల్లా వెల్దుర్తి ఎల్కపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద తొమ్మిది రోజులపాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం భక్తి గీతాలు, భజన కీర్తనల మధ్య వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుంది. పెద్ద ఎత్తున యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నృత్యాలు చేస్తూ వినాయకుడికి వీడ్కోలు పలుకుతున్నారు.ఈ కార్యక్రమంలో మధు, ప్రవీణ్, గణేష్, మైపాల్, గోవర్ధన్, నాగభూషణం, నరేష్, శ్రీకాంత్, మధు, మహేందర్, నాగరాజ్, మోహన్, సందీప్, శ్రీకాంత్, నవీన్, విజయ్, మధు, ప్రశాంత్, ప్రవీణ్, అనిల్, ప్రభు, చరణ్, నవీన్, సామ్సంగ్, మహేష్, పవన్, జైపాల్, పాల్గొన్నారు

## ఘనంగా మువ్వా విజయ్ బాబు వేడుకలు :.

సత్తుపల్లి సెప్టెంబర్ 6, ప్రజా గొంతుక న్యూస్ :. సత్తుపల్లి క్యాంపు ఆఫీస్ వాటర్ ప్లాంట్ నందు చైర్మన్ మువ్వా జన్మదిన వేడుకలు ఘనంగా ఆనంద ఉత్సవాలతో అభిమానుల మధ్య శ్రేయోభిలాషుల మధ్య జరిగింది. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. క్యాంపు ఆఫీస్ వాటర్ ప్లాంట్ నందు అభిమానుల ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి, మువ్వ విజయ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మువ్వా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని అభిమానులు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగినది.




## అర్విక కు మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ మనుమరాలు అర్విక కు మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల,జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది. అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని రాబోయే సంవత్సరం జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు కోరుకుంటూ,రంగురంగుల విరిసేది వసంతంలోని మనసుతో పువ్వులు అందరికీ ఆనందాన్ని ఇచ్చేది అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం.ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసిన,కాంగ్రెస్ నాయకులు :

సత్తుపల్లి సెప్టెంబర్ 6, ప్రజా గొంతుకు న్యూస్ :సిద్దారం గ్రామం లో పొంగులేటి, మువ్వా,అభిమానుల ఆధ్వర్యంలో, చైర్మన్ మువ్వా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామం లో, పొంగులేటి, మువ్వా అభిమానుల సమక్షం లో, చైర్మన్, మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అభిమానులు శ్రేయోభిలాషులు నిండు నూరేళ్లు జీవించాలని ఇంకా ఉన్నతమైన పదవులు ఆశించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మువ్వా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, మరన్ని ఉన్నతపదవులు చేపట్టాలని అభిమానులు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## గాగిళ్ళాపుర్ నవచైతన్య యూత్ వినాయకుని నిమర్జనం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:06:: మద్దూరు న్యూస్::11 రోజులు ఘనంగా పూజలు అందుకున్న, గణనాధుని నిమర్జన కార్యక్రమాన్ని, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్లాపూర్ గ్రామ నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అనంత భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలను పూర్తి చేసి, అనంతరం ట్రాక్టర్ పై గణేశున్ని ఊరేగిస్తూ, డీజే సౌండ్స్ తో, డప్పు చప్పుళ్లతో, టపాకాయలు కాల్చుతు, భక్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని గణేశునికి ఘనంగా వీడ్కోలు తెలుపుతూ, గణపతి బప్పా మోరియా, గణేష్ మహారాజ్ కి జై, అంటూ నిమర్జనం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు, పైస బాలకృష్ణ, ఇట్టబోయిన మధు, స్వామి, లింగం, బొయిని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## లంబోదరుడిని దర్శించుకున్న.... నకిరేకంటి సైదులు మాదిగ

నల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:06నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో మూడో వార్డు నందు,గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగాసీకే యూత్ ఆహ్వాన మేరకు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన.శ్రీ గణపతిని దర్శించుకున్న,,మాజీ యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగగణేష్ నవరాత్రి ఉత్సవాలలో సీకే యూత్ గణేష్ మండపం వద్ద గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ మండపం విచ్చేసిన స్టేజి దాత నకిరేకంటి సైదులు మాదిగని సి కే యూత్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమణయ్య,మాజీ మూడవ వార్డ్ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, చవ్వకుల రాజు, నల్గొండ శీను, రమేష్,సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్, రావులపాటి ఎల్లయ్య, కుకడాల సాయికుమార్,గుజ్జరి వేమయ్య,లింగ కారి నరేష్, ఇండ్ల రాజేష్, గుజ్జరి అనిల్, పేర్ల సైదులు, చెన్నం హరీష్, భాస్కర్, భాను, శ్రావణ్,సీకే యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమర్జనం లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 06: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో రథం గడ్డ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఫ్యాక్స్ ఛైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, చింతల కర్ణాకర్ రెడ్డి, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బనగారి శ్రీనివాస్, మొగుడంపల్లి ఆనంద్ , భూపాల్ రెడ్డి,కార్యకర్తలు, మరియు యూత్ సభ్యులు శ్రీశైలం, కుంట నవీన్, రాజు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులకు యూరియా సక్రమంగా సరఫరాచేసేలాచర్యలు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శనివారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో, పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచింది పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07 సెప్టెంబర్ 2025

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...

రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...జూపల్లి కృష్ణారావు..వాకిటి శ్రీహరి...జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్,



టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యకార,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అతిథులుగా విచ్చేసిన మంత్రులను సరితమ్మ దంపతులు సన్మానించారు.. వీరితో గద్వాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, యువజన నాయకులు పెద్దఎత్తున ఉన్నారు..

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుకు న్యూస్ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు గణేష్ మండపం వద్ద ఆదర్శ యూత్ అసోసియేషన్ వారు విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఆదిమహావిష్ణు



దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి హాజరైనారు పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమంలో జంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరు అన్నాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎక్కడ కూడా పడవేయవొద్దని కోరారు భక్తిశ్రద్ధలతో భగవంతునికి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఆదర్శ యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో అనేకం చేసి ఆదర్శ యూత్ వారు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు

## ఉన్నత విద్య కోసం సహాయం

### చేస్తానని హామీ ఇచ్చిన నల్ల మనోహర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కూడుదుల రాజేందర్ రెండు సంవత్సరాల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా తల్లి కూడా తీవ్ర అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించారు.



విద్యార్థిని రవళి తల్లిదండ్రులను కోల్పోయి అనాధ అయ్యింది. శనివారం రమ్య దశదిన కార్యక్రమం లో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి కొడుదుల రవళి ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ని రవళిని తల్లిదండ్రులు కోల్పోవడం చాలా బాధాకరమని తల్లితండ్రులు లేని లోటు ఎవరు తీర్చలేరని అను సానుభూతి వ్యక్తం చేశారు. అనాధగా మారిన విద్యార్థిని రవళికి భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో చదివేందుకు అయ్యే ఖర్చులు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతి ముదిరాజ్ కుల అధ్యక్షులు కలవేన రాజయ్య కలవేన మల్లేష్ కలవేన ఓదెలు రాజయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను,ఘనం గా సత్కరించిన...

### మండల విద్యాశాఖ అధికారి జమీర్ భాష.



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబగద్వాలజిల్లా ఎర్రవల్లి మండల విద్యాశాఖకార్యాలయంకొండేరు నందు మండల విద్యాశాఖ,అధికారిజెఅమీర్,భాషఆధ్వర్యంలోమండలస్థాయిఉత్తమఉపాధ్యాయుల,సత్కారకార్యక్రమాన్నిశనివారంఘనంగానిర్వహించారు.ఈ,కార్యక్రమానికిముఖ్యఅతిథిలుగాఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారిశ్రీ వెంకటేశ్వర్లు ధర్మవరంకాంప్లెక్స్,ప్రధానోపాధ్యాయులు వరద సుందర్




రెడ్డి,వేములజిహెచ్ఎంహనుమంతువల్లూరుజిహెచ్ఎంనారాయణచారి,మండలంలోనివివిధపాఠశాలలప్రభుత్వ,పాఠశాలల నుండి ప్రతిభకనబర్చినఉపాధ్యాయులనుగుర్తించి,ఉత్తమఉపాధ్యాయపురస్కారాలు ప్రదానంచేశారు.అలాగేమండలంలోనివివిధఉపాధ్యాయసంఘాల నాయకులుకార్యక్రమనిర్వహణలోపాల్గొనిఉత్తమఉపాధ్యాయులనుఘనంగాసత్కరించారు.ఈసందర్భంగాకార్యక్రమానికిహాజరైనముఖ్యఅతిథులుమీడియాతోమాట్లాడుతూఉపాధ్యాయులకృషి,అంకితభావాన్ని ప్రశంసిస్తూ,విద్యార్థుల భవిష్యత్తునుతీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని వారు పేర్కొన్నారు.అదేవిధంగా, విద్యా రంగంలోమరింతనాణ్యతసాధించేందుకుఉపాధ్యాయులుముందుండాలని వారుపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,మండలవిద్యాశాఖసిబ్బంది,విద్యార్థులువిద్యార్థినిలుతదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి రేషన్ కార్డుకు బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అద్భుత నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారుడైన పిల్లి ఆంజనేయులు నూతన రేషన్ కార్డు పై బియ్యం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వివాహమై కొన్ని సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు లేక బియ్యం రాక ఎంతో ఇబ్బందులకు గురయ్యానని నేడు కొత్త రేషన్ కార్డులో సన్న బియ్యం తీసుకోవడం ఒక పండుగ వాతావరణం లాగా అనిపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల మేలును కోరే ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి రేషన్ కార్డులు తినడానికి సన్నబియ్యం ఇంటికి ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, అక్కలకు చెల్లెళ్లకు ప్రయాణం చేయడానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇన్ని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండ్లు కనబడడం లేదా అని హెచ్చరించారు ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏ పథకాలు రావడం లేదు ఏం మార్పు లేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్,మినలాపురం సిద్ధులు, సందెల రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మమత గారిని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ,ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, గుర్రపు బాలరాజు ,సందెల రాములు, సందెల వెంకటేష్, జంగిడి సిద్దులు తదితరులు పాల్గొన్నారు



## వినాయక నిమర్జనం లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 06: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో రథం గడ్డ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఫ్యాక్స్ ఛైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, చింతల కర్ణాకర్ రెడ్డి, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బనగారి శ్రీనివాస్, మొగుడంపల్లి ఆనంద్ , భూపాల్ రెడ్డి,కార్యకర్తలు, మరియు యూత్ సభ్యులు శ్రీశైలం, కుంట నవీన్, రాజు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.